



## ప్రాధాన్యత రంగాలకు రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలి

**పంట రుణాలు లక్ష్యాన్ని సాధించినందుకు అభినందనలు తెలిపిన కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవర్**

సూర్యాపేట, నవంబర్ 30, ప్రభాతవార్త
ప్రాధాన్యత కలిగిన రంగాలకు అధిక మొత్తంలో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి బ్యాంకులు

2లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 01, డిసెంబర్ 2024 16 పేజీలు


# స్థానిక సమరానికి.. సమాయత్తం

జనవరి రెండో వారంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేయనుంది. జనవరి లేదా ఫిబ్రవరి మాసంలో ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి జనవరిలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నందున పార్టీ శ్రేణులు అంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హుజూర్నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పర్యటనలో స్పష్టం చేశారు. దీంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఇక గ్రామాల్లో ఎన్నికల సందడి, హడావుడి మొదలైంది. వివిధ పార్టీల నాయకులు వ్యూహాత్మకంగా ఇప్పటి నుంచే ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో పట్టు బిగించేందుకు దృష్టి సారించారు. అధికార పార్టీ నాయకులు ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల లోపే ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజల ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతోంది.

ప్రభాతవార్త, సూర్యాపేట


- సమగ్ర సర్వేతో మారనున్న రిజర్వేషన్లు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1768 గ్రామ పంచాయతీలు
- 2025 జనవరిలో ఎన్నికలు జరిగే అవకాశం
- పల్లె పోరులో ఆధిపత్యం నిలుపుకునేందుకు రాజకీయ పక్షాల హడావుడి
- నియోజకవర్గాలకు ప్రత్యేక నిధులు




2 లో..

# ఆగని అక్రమ.. దందా..!

2 లో..



భువనగిరి, ప్రభాతవార్త :
అధికారుల కండ్లుగప్పి యద్దేశ్చగా రేషన్‌బియ్యం దందా కొనసాగుతుంది. ప్రతి నెల రేషన్‌షాపులకు 30వ తారీఖు లోపు రేషన్‌బియ్యం చేరుతుంది. వచ్చిన బియ్యాన్ని 15వ తారీఖు లోపు లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంది. రేషన్‌బియ్యంపై కన్నేసిన ముఠా సభ్యులు గ్రామాల వారీగా ఏజెంట్లను నియమించుకుని కిలో రూ.8ల నుంచి మొదలుకుని రూ.12ల చొప్పున ఖరీదు చేస్తూ గుట్టుచప్పుడు కాకుండా ఒక ప్రదేశంలో నిల్వ చేస్తున్నారు. ఈ తతంగం అంతా ప్రతి నెల 7వ తారీఖులోపు కొన్ని మండలాల్లో రేషన్‌బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌లకు తరలించే మాఫియా ముఠా ప్రజాపంపిణీ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నా అటువైపు కన్నెత్తి చూసే నాధుడే కరువయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని

- -అడ్రస్సు లేని ఎన్‌ఫోర్స్‌మెంట్
- -కరువైన నిఘా
- -బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న రేషన్‌బియ్యం

# రాజీ కుదుర్చుకుంటారా.. రంగంలోకి దిగమంటారా!

## వైన్స్ నిర్వాహకులపై ఎక్సైజ్ అధికారుల హుకుం

రామన్నపేట, ప్రభాతవార్త
రామన్నపేట మండలంలో పుట్టగొడుగుల్లా వెలుస్తున్న బెల్టు వ్యవహారం, కల్తీ మద్యం అమ్మకాలు తదితర అక్రమదందాలపై ఇటీవల "వార్త" తెలుగు జాతీయ దినపత్రికలో వరుస కథనాలు రావడంతో స్థానిక ఎక్సైజ్ అధికారులు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. కల్తీ మద్యం అమ్మకాల వ్యవహారం,



2 లో..

# స్థానిక సమరానికి సమాయత్తం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ఏడాది జనవరి 31న సర్పంచుల పదవీ కాలము ముగిసింది. ఫిబ్రవరి 1 నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభించారు. పది మాసాలుగా గ్రామపంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్నాయి. నిధులు లేక సమస్యలు తిష్ట వేస్తున్నాయి. గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక అధికారులు గ్రామాల్లో సమస్యల పరిష్కారంపై దృష్టి సారించినప్పటికీ నిధుల కొరత కారణంగా సమస్యలు పరిష్కరించలేకపోతున్నారు. దీంతో గ్రామాల్లో ప్రజల నుండి వ్యతిరేకత వస్తుంది. వాస్తవంగా ఈ సంవత్సరం అక్టోబర్, నవంబర్ మాసాల్లో గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వము ముందుగా భావించింది. బిసి కులగణలో భాగంగా సమగ్ర సర్వే నిర్వహించాల్సి ఉండడంతో గ్రామపంచాయతీ ఎన్నికలు అనుకున్న సమయంలో నిర్వహించలేకపోయారు. ప్రస్తుతము ఇంటింటి సర్వే కొనసాగుతుంది. వివరాలు ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. ఆ తర్వాత నివేదికను బీసీ కమిషన్ ప్రభుత్వానికి అప్పగించనుంది. ఈ ప్రక్రియ పూర్తి అయ్యేసరికి మరో నెల రోజులు గడువు పట్టనుంది. బీసీ కమిషన్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన తర్వాత బిసి రిజర్వేషన్లు ప్రకటించాల్సి ఉంటుంది. గత కొంతకాలంగా అన్ని పార్టీల్లోని బీసీలు కుల గణన చేపట్టాలని ఆందోళనలు చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేసేందుకు సర్వేను నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ మాసంలో సర్వేకు సంబంధించి ప్రక్రియను పూర్తిగా వించి రిజర్వేషన్లు ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. జనవరి రెండో వారంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేయనుంది. జనవరి లేదా ఫిబ్రవరి మాసంలో ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి జనవరిలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నందున పార్టీ శ్రేణులు అంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హుజూర్నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పర్యటనలో స్పష్టం చేశారు దీంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఇక గ్రామాల్లో ఎన్నికల సందడి, హడావుడి మొదలైంది. వివిధ పార్టీల నాయకులు వ్యూహాత్మకంగా ఇప్పటి నుంచే ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో పట్టు బిగించేందుకు దృష్టి సారించారు. అధికార పార్టీ నాయకులు ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల లోపే ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజల ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతోంది. రైతు భరోసా, రెండు లక్షల రూపాయల రుణమాఫీ విషయంలో కూడా రైతులందరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపట్టింది. డిసెంబర్లో రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వము ప్రయత్నిస్తుంది. లేనిపక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో ప్రభుత్వం కూడా ముందు జాగ్రత్తగా అడుగులు వేస్తుంది. పార్టీలకు అతీతంగా ఎన్నికలు జరుగుతాయి. అయినప్పటికీ గ్రామాల్లో పార్టీ వాతావరణం సృష్టిస్తారు. కాంగ్రెస్ పార్టీ నేతలు పలు పార్టీల నాయకులను కాంగ్రెస్ లోకి ఆహ్వానించేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ నాటికి ఇతర పార్టీల వారిని చేర్చుకునేందుకు నిర్ణయించారు. గెలుపే లక్ష్యంగా తీసుకొని కాంగ్రెస్ పక్కా ప్రణాళికతో ముందుకెళ్తుంది. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు ప్రతిపక్ష పార్టీలు సమాయత్తమవుతున్నాయి. ఏ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు సఫలీకృతం అవుతాయో వేచి చూడాల్సిందే. ఇది ఇలా ఉండగా రైతు భరోసా, 2 లక్షల రూపాయల రుణమాఫీ విషయంలో ప్రభుత్వము రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. రైతుల ఓట్లు పొందాలంటే ప్రభుత్వము అమలు చేస్తామన్న పథకాలను అమలు చేసి తీరకపోతే ఎన్నికల్లో అధికార పార్టీకి నష్టం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వము అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటుంది. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా రిజర్వేషన్లు మారలున్నాయి. గ్రామాల్లో ఉన్న సామాజిక వర్గాలను బట్టి రిజర్వేషన్లపై అంచనా వేసుకుంటున్నారు. రిజర్వేషన్లపై నలుగురు కూడిన చోట చర్చ జరుగుతుంది. జనవరిలో ఎన్నికలు జరుగుతాయని రాష్ట్ర మంత్రులు ప్రకటించడంతో రిజర్వేషన్ల చర్చ కొనసాగుతుంది. గ్రామాల్లో ఓటర్ల జాబితాలు తయారు చేసిన అధికారులు ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1768 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 4388 వార్డులు ఉన్నాయి.6, 82,882 మంది ఓటర్లు ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 856 గ్రామపంచాయతీలు ఉన్నాయి.7, 392 వార్డులు ఉన్నాయి.10, 42,545 మంది ఓటర్లు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 426 గ్రామపంచాయతీలు 3698 వార్డులు ఉన్నాయి.5, 20,441 మంది ఓటర్లు ఉన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాలు, తదితర ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేసి ఉంచారు. అక్టోబరు, నవంబర్లో ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతో ముందుగానే అధికారులు మేల్కొని ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలను సిద్ధం చేశారు. ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. వచ్చే జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ఎన్నికలు జరగడం ఖాయమని అనుకొని వివిధ పార్టీల నేతలు గ్రామాల్లో రంగాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఇక వరుస స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పిటిసి, పురపాలక సంఘాల ఎన్నికల తో పాటు సింగిల్ విండోఎన్నికలు కూడా జరగనున్నాయి. ఈ క్రమంలో వివిధ పార్టీల నాయకులు ఇప్పటినుంచే పకడ్బందీ కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారు. ఎవరు శుభకార్యానికి పిలిచిన హాజరవుతున్నారు. పలు కార్యక్రమాలకు విరాళాలు కూడా అందజేస్తున్నారు. ఆశావాహులు ఇప్పటినుంచే పాట్లు పడుతున్నారు. కాగా అధికార పార్టీ ఎమ్మెల్యేలు అభివృద్ధి పనులపై దృష్టి సారించారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు యుద్ధ ప్రాతిపదికపై చేస్తున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నాటికి అభివృద్ధి మేనిఫెస్టో గా ప్రజల ముందుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషి చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యే కోటా కింద అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల కింద ఉమ్మడి నల్లగొండ జిల్లాకు 120 కోట్లు కేటాయించారు. నియోజకవర్గానికి 10 కోట్ల రూపాయల చొప్పున నిధులు మంజూరు అయ్యాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ మేరకు ప్రణాళిక శాఖకు సంబంధిత ఉత్తర్వులు ప్రభుత్వము జారీ చేసింది. నల్లగొండ జిల్లాలో ఆరు శాసనసభ నియోజకవర్గాలు ఉండగా 60 కోట్లు రూపాయలు మంజూరయ్యాయి. సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు 40 కోట్ల రూపాయలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో రెండు శాసనసభ నియోజకవర్గాలకు 20 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. ఈ నిధులతో ఆయా నియోజకవర్గాల్లో ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడల నిర్మాణము, మూత్రశాలల మరమ్మతులు, అదనపు తరగతి గదుల నిర్మాణము చేపట్టాల్సి ఉంది. గ్రామాలు, పట్టణాల్లో తాగునీటి సౌకర్యము, రహదారుల నిర్మాణము, మురుగు కాలువలు, కల్వర్టులు, భవనాల నిర్మాణము చేపట్టాల్సి ఉంటుంది. ప్రత్యేక అభివృద్ధి నిధులతో ఆయా నియోజకవర్గాలలో ఏ ఏ పనులు చేపట్టారు ప్రభుత్వము నిర్ణయించింది. ఎంపిక చేసిన పనులు ఏడాదిలోపు పూర్తి చేయాలని ప్రభుత్వము జారీచేసిన నిబంధనలో పేర్కొంది.

ముందుగా పనులను ఎంపిక చేసి అంచనాలను రూపొందించాలి. అనంతరము జిల్లా ఇన్చార్జి మంత్రి ఆమోదం తీసుకోవాలి. ఆ తర్వాత పనులు చేపట్టాల్సి ఉంటుంది. ఈ పనులు కూడా సాధ్యమైనంత తొందరలో పూర్తి చేసేందుకు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చర్యలు చేపట్టారు. ఎన్నికల ముందు అభివృద్ధి పనులు చేస్తే ఎన్నికల్లో లబ్ధి పొందవచ్చని ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గాలు కొలువు తీరనున్నాయి.

# రాజీ కుదుర్చుకుంటారా... లేదా రంగంలోకి దిగమంటారా...!

(మొదటి పేజీ తరువాయి..)

బెల్టు షాపులు, వైన్స్ దుఖాణాల నుండి నెలవారీగా ఎంత ఇచ్చుకుంటాన్నారు, ఎవరిద్వారా అధికారులకు చేరుతున్నాయో పూర్తి చిట్టా వివరాలు వార్త బయట బట్టబయలు చేసింది. అందుకే రాజీ కుదుర్చుకోమంటారా... లేదా రంగంలోకి దిగి చర్యలు తీసుకోమంటారా అంటూ ఎక్సైజ్ అదికారులు వైన్స్ నిర్వాహకులకు హుకూం జారీచేసినట్లు సమాచారం. రాష్ట్ర స్థాయిలో ఈ కథనాలు సంచలనం రేకెత్తించాయి. ఎప్పుడైనా రాష్ట్ర స్థాయి ఎక్సైజ్ అధికారులు ఈ విషయాలపై ఆరాతీస్తారోనని ఇక్కడి స్థానిక ఎక్సైజ్ అధికారులు వైన్స్ నిర్వాహకులను రాజీచేసుకుని అక్రమాల గుట్టును రట్టుకాకుండా చూసుకోవాలని వారిపై తీవ్రమైన ఒత్తిడి పెడుతున్నట్లు కొందరు వైన్స్ వ్యాపారులు చెపుతున్నారు. కాగా రామన్నపేట ఎక్సైజ్ సర్కిల్ పరిదిలోని సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్, రామన్నపేట బెల్టు దుఖాణాల నిర్వహణ మరీ పెచ్చరిల్లుతుండటంతో ఇటీవల మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డి వీటికి అడుకట్ట వేయాలని ఎక్సైజ్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీచేసారు. అయినా బెల్టుషాపుల వారితో వైన్స్ నిర్వాహకులు బేరసారాలు కుదుర్చుకుని ఎమ్మెల్యే ఆదేశాలను తుంగలో తొక్కి తమ అక్రమదందాను కొనసాగిస్తుండటంతో ఇక్కడి మహిళలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తుండమే కాకుండా తామే రంగంలోకి దిగి ఈ ఆగడాలను నిలువరించాల్సి ఉంటుందని ఇటు ఎక్సైజ్ అధికారులను, అటు వైన్స్ నిర్వాహకులను ఈ ప్రాంత మహిళలు హెచ్చరిస్తున్నారు. బాహాటంగా కొనసాగుతున్న బెల్టు వ్యవహారంపై, కల్తీ మద్యంపై స్థానిక ఎక్సైజ్ అదికారులు, జిల్లా అధికారులు ఇప్పటివరకూ స్పందించక పోవడంపై మామూళ్ళ వ్యవహారం ఎంత పెద్ద ఎత్తున్న నడుస్తుందోనని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొత్తంమీద వీరి ధనార్జన కోసం మందుబాబులను అడ్డంగా దోచుకుంటున్నట్లు తెలుస్తుంది. సంబంధిత అధికారులకు ఎవరి వాటాలు వారికి అందుతుండగా మమ్మల్ని ఎవరు ఏం చేయలేరని వైన్స్ వ్యాపారులు ధీమాను వ్యక్తపరుస్తున్నారు. గతంలో మద్యనిషేదం కోసం ధూబగుంటలో మహిళలు ఏకతాటిపైకి చేరి చేపట్టిన తరహా ఉద్యమాన్ని ఇక్కడి మహిళలు ఈ అక్రమ వ్యాపారాన్ని అరికట్టడానికి అలాంటి మరో ఉద్యమాన్ని తలపెట్టడానికి సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత ఎక్సైజ్శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ప్రాధాన్యత రంగాలకు రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలి

(మొదటి పేజీ తరువాయి..)

సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్వినందులాల్ పవర్ తెలిపారు శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన డిసిసి,డియల్ఆర్సి సమావేశానికి చైర్మన్గా జిల్లా కలెక్టర్ తేజస్, కన్వీనర్ గా లీడ్ బ్యాంకు మేనేజర్ చింతల బాపూజీ వ్యవహరించారు. ఈ సమావేశంలో వార్షిక ప్రణాళిక సంబంధించి ఉన్న 2024 25 సంవత్సర లక్ష్యం 8994. 16 కాగా రెండవ త్రైమాసానికి 5700.39 కోట్లు 63.38 లక్ష్యాలను సాధించారని ,వ్యవసాయ రుణాలకు గాను గ్రాఫ్ లోన్స్ 84.65 రేండవ త్రైమాసికంలో లక్ష్యం సాధించినదని. ఈ సంవత్సరానికి గాను 2942.48 కోట్లు లక్ష్యం కాగా రెండవ త్రైమాస్కానికి 2490.73 కోట్లు సాధించడం జరిగిందని దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు గాను 97. 13 సాధించడమైనదని సంవత్సర లక్ష్యానికి గాను 1004.8 కోట్లు లక్ష్యం కాగా 976 కోట్లు వ్యవసాయ రంగాలకు రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రాధాన్యత రంగాలకు గాను రెండవ త్రైమాసికములు 62.17 శాతం పూర్తి చేశారని ఈ సంవత్సరం లక్ష్యం 7570.66 కోట్ల గాను 4706.62 కోట్లు ప్రాథమిక రంగాలకు రుణాలు అందజేశారని ఎల్డిఎం పేర్కొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యతరంగాలకు బ్యాంకర్లు అధికరణాలు ఇవ్వాలని జిల్లాలోని కొన్ని బ్యాంకులు తమ లక్ష్యాలను సాధించడంలో సహకరించడం లేదని వారి సహకారాన్ని పూర్తిగా అందించి లక్ష్యాలు సాధించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ వీవి అప్పారావు మాట్లాడుతూ బ్యాంకర్లు మహిళా సంఘాలకు 3 51 కోట్ల 300 కోట్లు అందించారని పూర్తి సహకారం అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ 300 మంది లబ్ధిదారులు ఎస్సీ కార్పొరేషన్ లోన్ కొరకు దరఖాస్తు చేసుకున్న గా 2 69 మందికి రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు డిటిడిఓ శంకర్ మాట్లాడుతూ 54 మంది ఎస్టి లబ్ధిదారులు రుణం కొరకు దరఖాస్తు చేసుకున్న గా 33 మందికి రుణాలు మంజూరు చేయడం జరిగిందని వివిధ కారణాలవల్ల 21 మంది పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బిఐ ఏజీఎం గౌతమి నవార్డు డిడియం సత్యనారాయణ ఎస్బిఐ ఆర్ఎం ఉపేంద్ర భాస్కర్ యూబీఐ డీజీఎం హనుమంత రెడ్డి డిఆర్డిఏ పిడి వివి అప్పారావు ఏ డి ఎస్ సి కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్ శంకర్ పరిశ్రమల శాఖ అధికారి సీతారాం నాయక్ జిల్లాలోని అన్ని బ్యాంకులు మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆగని అక్రమ దందా

(మొదటి పేజీ తరువాయి..)

రాజాపేట మండల కేంద్రంగా జిల్లా పరిధిలోని కొన్ని మండలాల నుంచి రేషన్బియ్యాన్ని ఏజెంట్ల ద్వారా ఖరీదు చేసి అక్రమదందా కొనసాగిస్తున్నా ... వాటిని నిరోధించాల్సిన ఎన్ఫోర్స్మెంట్ బృందాలు చేతులు కాలినంక ఆకులు పట్టుకుంటున్నారన్న చందంగా అడపా దడపాకు రేషన్షాపులను తనిఖీ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లా పరిధిలోని బీ.బీ నగర్, పోచంపల్లి, రామన్నపేట, వలిగొండ, బొమ్మలరామారం, తుర్కపల్లి, గుండాల, మోత్కూరు, అడ్డగూడూరు, మోటకొండూర్ తదితర మండలాల నుంచి ప్రతి నెల రేషన్బియ్యం బాహటంగానే బ్లాక్ మార్కెట్కు తరలిపోతున్నా కళ్లెం వేసే నాదుడే కరువయ్యారు. ఇటీవల వలిగొండ మండల కేంద్రంలో పెద్ద మొత్తంలో రేషన్బియ్యం మిల్లులకు చేరవేసి ఇతర ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో అధికారులకు పట్టుబడ్డ సంఘటన మరువకముందే ఈ ప్రాంతంలో రేషన్బియ్యం దర్జాగా ఇతర ప్రాంతాలకు తరలిపోతూనే ఉంది. నిత్యం ప్రతినెల మొదటి వారంలో రేషన్బియ్యాన్ని బ్లాక్ మార్కెట్కు తరలించే ముఠా సభ్యులు నెంబర్ ప్లేట్ లేని వాహనాలను గ్రామాలలో తిప్పుతూ రేషన్బియ్యం కొంటామని మైక్ సెట్ ద్వారా ప్రచారం చేస్తూ ప్రజల నుంచి అర్ధకు పావుశేరును కొనుగోలు చేస్తూ తమ వ్యాపారాలను మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగిస్తున్నా ... అటువైపు దృష్టి సారించే నాధుడే కరువయ్యారు. ఇటీవల జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి రేషన్బియ్యం పంపిణీ చేయగా ... రేషన్షాపుల్లో నిల్వ ఉండాల్సిన బియ్యం సక్రమంగా ఉన్నాయా ..? లేవా అనే కోణంలో ఆరా తీయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలను జారీ చేసిన మొక్కుబడిగా క్షేత్రస్థాయిలోని కొంతమంది అధికారులు తనిఖీలు చేసి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 515 రేషన్షాపుల ద్వారా 2,16,840 రేషన్కార్డు లబ్ధిదారులకు రేషన్బియ్యం సరఫరా చేసేందుకు ప్రభుత్వం బియ్యాన్ని పంపిణీ చేస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజల దరికి చేరాల్సిన రేషన్బియ్యం పక్కదారి పట్టకుండా ఏ మేరకు కొరడాలు ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.

# నాట్కో ట్రస్ట్ ద్వారా మోలిక సదుపాయాలు ఏర్పాటు

**విద్యార్థులకు వాటర్ ట్యాంక్ ఏర్పాటు ఎంపీ రఘువీర్ రెడ్డిసొంత నిధులతో వాక్ బ్రిడ్జి ఏర్పాటు చేస్తా :ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి**

**: ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 30**



నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాలలో నాట్కో ట్రస్టు ద్వారా 80 లక్షల వ్యయంతో నిర్మించిన మోలిక సదుపాయాలను ప్రారంభోత్సవం కార్యక్రమం కి ముఖ్య అతిథులుగా నల్గొండ జిల్లా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి పాల్గొన్నారు, వారికి పాఠశాల విద్యార్థులు ఎన్.సి.సి గౌరవ వందనం పలికారు,శనివారం హిల్ కాలనీ బిసి గురుకుల పాఠశాలలో నాట్కో ట్రస్టు ద్వారా నిర్మించిన మౌలిక వసతులను ఎంపీ, ఎమ్మెల్యే, ప్రారంభించారు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజశేఖర్ మాట్లాడుతూ పాఠశాలలో ప్రధానంగా ఉన్న సమస్యలు వాటర్ ట్యాంక్ మరియు వాటర్ మోటార్స్ సదుపాయం పిల్లలకు వాక్ బ్రిడ్జి ఇతర సమస్యలు వివరించారు,పాఠశాలలో మౌలిక సదుపాయాలు నిర్మించిన నాట్కో ట్రస్ట్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ సందర్భంగా ఎంపీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్కరిస్తాం అని అన్నారు, నాట్కో ట్రస్టు విద్యార్థులకు మరిన్ని సేవలు అందించాలన్నారు,ప్రతి విద్యార్థి విద్యతో ఉన్నత శిఖరాలను చేరుకుంటా నన్నారు, ఈ సందర్భంగా ఎంపీ నిధులతో తక్షణమే వాటర్ ట్యాంక్ నిర్మిస్తామన్నారు, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ప్రధానంగా ఉన్న సమస్య విద్యార్థులు జాతీయ రహదారిపై అనేక ఇబ్బందులు పడుతున్నారు, ఇకపై విద్యార్థుల సమస్యను తక్షణమే తన సొంత సౌజన్యంతో నిర్మిస్తానని ఎమ్మెల్యే తెలిపారు, మరియు నియోజక వర్గ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్న తక్షణమే పరిష్క రిస్తానని అన్నారు, నాట్కో ట్రస్టు సేవలను అభినందించారు, రాబోయే రోజుల్లో నాట్కో ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలకు కృషిచేయాలని ఎమ్మెల్యే అన్నారు, నాట్కో ట్రస్ట్ ఎండి మాట్లాడుతూ ట్రస్టు ద్వారా నిర్మించిన సేవలను విద్యార్థులు వినియోగించు కోవాలన్నారు, రాబోయే రోజుల్లో ట్రస్టు ద్వారా మరిన్ని సేవలు చేస్తామన్నారు,ఈ కార్యక్రమంలో అనుముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,నందికొండ మున్సిపల్ చైర్మన్ తిరుమల కొండ అన్నపూర్ణ,వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి, 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,ఒకటవ వార్డు కౌన్సిలర్ మంగతా నాయక్,మాజీ వైస్ చైర్మన్ బిన్ని,తిరుమలగిరి మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,నాట్కో మేనేజర్ రంజిత్,పాఠశాల ఉపాధ్యాయు లు,తదితరులు పాల్గొన్నారు,

# నేరాలు-దారుణాలు

## కరెంట్ షాక్ తగిలి మహిళ మృతి

*నిడమానూరునవంబర్ 30(ప్రభాత వార్త*



నిడమానూరు మండలం తుమ్మడం గ్రామానికి చెందిన గోపోజు మేరమ్మ రేణుక (భర్త మధు వయసు 30 సంవత్సరాలు కులము/ మాదిగ అను మహిళ నిన్నటి రోజు శుక్రవారం తేది29.11.2024 సాయంత్రం07 గంటల సమయంలో తను ఇంటి ముందల గల బాత్రూంలో స్నానం చేసి వచ్చే క్రమంలో బాత్రూం రేకు డోరు తెరవగా పక్కనే గల డ్యామేజ్ అయినా కరెంటు వైర్ కు తగలుగా మేరమ్మకు షాక్ తగిలి బాత్రూంలో పడిపోగా శాంసంగ్ బాత్రూం డోరు తీసే క్రమంలో తనకి కూడా షాక్ తగలగా తన అరుపులు విని భర్త మధు మరికొందరు వచ్చి నేరమును చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్ పరిశీలించి చనిపోయిందని నిర్ధారించినాడు మేరమ్మ తల్లి లక్ష్మమ్మ ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్ చేస్తున్నట్లు ఎస్సై గోపాలరావు తెలిపారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి ఎస్సై వీరాశేఖర్

*తిరుమలగిరి (సాగర్) ప్రభాతవార్త :*




యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్సై వీరాశేఖర్ అన్నారు.. శనివారం పగడాల సైదులు యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రేట్ వే స్కూల్ లో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంకి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అదేవిధంగా ₹మిషన్ పరివర్తన్₹ కార్యక్రమం పట్ల విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి డ్రగ్స్ వంటి వ్యాసనాల పట్ల విద్యార్థులు యువత దూరంగా ఉండాలని ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు.మత్తు వ్యసనాల బారినా ఆరోగ్య సమస్యలతో పాటు ఆర్థికంగా చితికి పోతారన్నారు.విద్యార్థులు యువత వాటి పట్ల ఎప్పటికప్పుడు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.మత్తుకు బానిసలై సుఖమంతమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అన్నారు యువత ఒత్తిడిలో ఉన్నప్పుడు స్నేహితులు లేక ఉపాధ్యాయులకు తెలియపరచాలన్నారు. క్షణికావేశంలో ఎటువంటి కఠిన నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు విద్యార్థుల పరివర్తనలో మార్పులు సహజంగా జరుగుతాయని అన్నారు. మంచి స్నేహంతోనే మీ ప్రవర్తన మారుతుందని ఆయన ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎల్. బ్రహ్మచారి, శ్రీనివాస్ చారి,సామాజిక కార్యకర్త పగడాల సైదులు యాదవ్..... పాఠశాల సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాజశేఖర్, సయ్యద్, శ్యాంసుందర్ రెడ్డి, వి.శ్రీనివాస్,బషీర్,మంజుల, మోక్షరాణి, సరిత, శోభారాణి లక్ష్మీ, కళ్యాణి, మంజుల,మల్లీశ్వరి,రాధిక, హామీదా, సింహాద్రి, లచ్చు తదితరులు పాల్గొన్నారు

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 30:*



క్రీడా పోటీలో గెలుపు ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తితో మెలగాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ లు అన్నారు. విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ సంస్కార్ సప్తాహం ఉత్సవాలలో భాగం గా అహల్య పట్టణం లో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు శనివారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడలు నైపుణ్యంతో ప్రతిభతో, యుక్తితో, సమయస్ఫూర్తితో ఆటల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు.రామదూత హనుమంతుడిని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి రాష్ట్ర స్థాయి నుంచి దేశం తరఫున కబడ్డీ పోటీలో పాల్గొని దేశానికి నల్గొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో బజరంగ్ దళ్ తెలంగాణ ప్రాంత సంయోజక్ శివరాములు,విభాగ్ సంయోజక్ కొన సందీప్, మేడేపల్లి మోహన్ రావు, తోట భాను ప్రసాద్, హనుమాన్ గురుస్వామి మురళీకృష్ణ, వెలిజాల నరసింహ, ప్రకాష్ రెడ్డి, బొమ్ము పాల కోటేష్, శ్రీనివాస్, సతీష్, ప్రభాకర్, జగదీష్ , శశికుమార్, పునీత్, ప్రశాంత్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోనీ ముఖ్యమంత్రి

**అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం**



**తిరుమలగిరి సాగర్ :** విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్ఎఫ్ఐ నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ అన్నారు.శనివారం రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాల బంద్ లో భాగంగా తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలు బంద్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డ బియ్యంతో నాసిరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు.గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాపితంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు. వరుస ఘటనలపై ముఖ్యమంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రంగ, శివ, మహేష్,బ్రహ్మం,వినయ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ విజయవంతం

*పెద్ద అడిశర్లపల్లి 30 నవంబర్ ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ సంఘటనలపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బంధు పిలుపుమేరకు మండల కేంద్రంలో ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలను శనివారం నాడు ఆ సంఘ నాయకులు బంద్ చేయడం జరిగింది, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దున్న రవి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గత నెల రోజుల నుండి ఫుడ్ ఫాయిజన్ తో విద్యార్థుల ప్రాణాలు పోతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు పట్టించుకోవడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడు తుంద న్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా దొడ్డ బియ్యంతో నాసిరకమైన కూరగాయలతో భోజనం పెడుతున్నారన్నారు. గురు కుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థకు గురవుతున్నారు.వరుస ఘటనలపై ముఖ్య మంత్రి బాధ్యత వహించాలి అలాగే ఫుడ్ ఫాయిజన్ తో మృతి చెందిన విద్యార్థుల మృతి కూడా ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్ఎఫ్ఐ నాయకులు ఇద్ది రాములు, భుషరాజు రాము,ప్రకాష్, మహేష్, రాకేష్, శివ ,తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ పాయిజన్ జరుగుతున్న పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**సీనియర్ మహిళా కబడ్డీ జట్టు ఎంపిక**



**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 30:** నల్లగొండ జిల్లా మహిళా కబడ్డీ జట్టు ఎంపికను డిసెంబర్ 3 న అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో మధ్యాహ్నం 3:30 గంటలకు నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శి. బ్రహ్మ లో కా రా వు , బి.కర్తయ్యలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారునిలు 75 కేజీ ల లోపు బరువు కలిగిఉండాలన్నారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని కోరారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 7.8.9.10 తేదీలలో 71 వ తెలంగాణ రా ష్ట్ర అంతర్ జిల్లాల మహిళల కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొంటారని వారు తెలియజేశారు.

## విద్యాసంస్థల బంద్ కార్యక్రమం విజయవంతం

*కోదాడ నవంబర్ 30 ప్రభాతవార్త:*

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో గురుకుల పాఠశాలలలో విద్యార్థులకు కలుషిత ఆహారాన్ని అందించటం నిరసిస్తూ అన్ని విద్యార్థి సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలోని ప్రభుత్వ విద్యాసంస్థల బంద్ కార్యక్రమం విజయ వంత మయ్యింది ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి చందర్రావు మాట్లాడుతూ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం పరిపాలన లోపం అని విద్య శాఖలో నిధులు కేవలం 8 నిధులు బడ్జెట్లో కేటా యించడం దుర్మార్గమని అన్నారు అందుకనే ప్రభుత్వ విద్యాసంస్థల్లో వరుస ఫుడ్ పాయిజన్లు జరుగుతున్నాయని విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు విద్యార్థినిలకు మరుగుదొడ్ల సమస్య కీలకంగా ఉందని చలికాలంలో



విద్యార్థినీలకు ఆశ్రమ పాఠశాలల్లో దుప్పట్లు కూడా అందించలేదని ఎక్కడ వే సిన గొంగడి అక్కడే ఉన్నట్లు ప్రభుత్వ విద్యాసంస్థలలో సమస్యలు అట్లనే మిగిలి పోయాయన్నారు .తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించాలని, బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యాసంస్థల్లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్ యూ డిమాండ్ చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో వేణు, పులి రాఖి, కమల ఉదయ్, చరణ్, ఉమేష్, ఉదయ్ ,సుమన్, గౌతమ్, సందీప్ ,మధు, కిరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఐ ఎ ఎల్ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలి

*కోదాడ నవంబర్ 30 ప్రభాతవార్త:*



ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్( ఐ ఎ ఎల్) రెండవ రాష్ట్ర మహాసభలు విజయవంతం కావాలని పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. హనుమకొండ లో జరగనున్న ఐఏఎస్ రెండవ రాష్ట్ర మహాసభలకు శనివారం తరలి వెళ్తున్న న్యాయవాదుల వాహనాలను జండా ఊపి ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలు విజయవంత కావాలని ఆకాంక్షించారు. న్యాయవాద వృత్తిలో ఎదురవుతున్న సవాళ్లు ,వాటి పరిష్కారం పై మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేయనున్నట్లు ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు తెలిపారు. ఈ సభలకు తరలివెళ్లిన వారిలో కోదాడ అధ్యక్షుడు ఎస్ కే రహీం, ఉపాధ్యక్షులు కోడూరు వెంకటేశ్వరరావు, తాటి మురళి, జాయింట్ సెక్రెటరీ ఆవుల మల్లికార్జున రావు, సంఘం జిల్లా బాధ్యులు దొడ్డ శ్రీధర్, బెల్లంకొండ గోవర్ధన్, సీనియర్ న్యాయవాదులు తమ్మినేని హనుమంతు రావు, డి వీ లక్ష్మీకాంత్, సిలివేరు వెంకటేశ్వర్లు, చెన్న బల నరసయ్య, జూనియర్ న్యాయవాదులు సామా నవీన్, పెద్దబ్బాయి, నాగుల మీరా, నాగుల పాషా, బొడ్డుపల్లి శ్రీనివాస్ తదితరులు వున్నారు.

## ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి

*నడిగూడెం, నవంబర్ 30, ప్రభాతవార్త.*


ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని సిరి ఫౌండేషన్ వ్యవస్థాప కులు మొలుగూరి గోపయ్య (గోపి ) కోరారు. శనివారం నడిగూడెం మండలం రత్నవరం గ్రామానికి చెందిన గత మూడేళ్లుగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కన్నెబోయిన రామారావు వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన క్షేత్ర దినోత్సవం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత 60 ఏళ్లుగా చేస్తున్న రసాయన వ్యవసాయంతో నేలసారం పూర్తిగా తగ్గిందని, భవిష్యత్ లో పంటలు పండే పరిస్థితి ఉండదన్నారు. రోజు రోజుకు రాసాయనాలతో పండించిన పంటను ఆహారంగా తీసుకోవడం వలన జబ్బులు సోకుతున్నాయాన్నారు.కాబట్టి ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం ఒక అర ఎకరంలో లేదా ఒక పెద్ద మడిలో ప్రకృతి వ్యవసాయం



చేయాలన్నారు. అనంతరం రైతు రామారావు ప్రకృతి వ్యవసాయంలో అనుభవాలు తోటి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రైతు కన్నెబోయిన రామారావు, గ్రామ రైతులు పగడాల భూపాల్ రెడ్డి, పోలంపల్లి నాగేశ్వరావు, సరసన రంగారెడ్డి, కన్నెబోయిన వెంకన్న, కొత్త వెంకట రెడ్డి, మోలుగూరి వీరయ్య, ఉపేందర్ పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి

*మునగాల నవంబర్ 30 ప్రభాతవార్త*



రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు ముందుకు సాగాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు కోరారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని,గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన సీట్లు యధాతధంగా కొన సాగించాలని 27 శాతం ఉన్నబీసీల రిజర్వేషన్లు 50 శాతానికి పెంచడం ద్వారా బీసీలకు సముచిత న్యాయం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టడం చారిత్రాత్మకమని సుదీర్ఘ కాలంగా బీసీలు చేస్తున్న పోరాటానికి లభించిన విజయం అని దేశంలో సగానికి పైగా ఉన్న బీసీలు రాజ్యాధికారం సాధించడం లక్ష్యంగా ముందుకు సాగాలని దేశానికి స్వాతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు దాటినప్పటికీ నేటికీ బీసీలు పాలితులు గానే మిగిలిపోయారని, బీసీలు తమ హక్కుల కోసం పాలకులను యాసించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు,ఆయన వెంట బీసీ నాయకులు చిలకరాజు శ్రీను, కొమర్రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి

*అనంతగిరి నవంబర్ 30 ప్రభాత వార్త:*



మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా కార్యకర్తలకు వైద్య సిబ్బందికి జాతీయ కుష్టి వ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా పి హెచ్ ఎన్ ఓ అనంతలక్ష్మి పాల్గొని మాట్లాడారు జాతీయ కుష్టి వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఉన్న గ్రామాలలో డిసెంబర్ 2 నుండి 15 వరకు ఆశా కార్యకర్తల చేత ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు.కుష్టి వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాలలో నీరు నిల్వ కాకుండా దోమల ఆవాసాలకు అడ్డుకట్ట వేయాలని,తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఓ ఉపేందర్,సూపర్వైజర్ ఉమ, ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ వార్త



## మధ్యాహ్న భోజనం పరిశీలన

*నడిగూడెం, నవంబర్ 30, ప్రభాతవార్త.*



మండలంలోని తెల్లబల్లి కాంప్లెక్స్ పరిధిలో ఎంపీపీ ఎస్ ఏక్లాస్గాని పేట మరియు ఎంపీపీస్ ఏక్లాస్గాని పేట తండా లలోని పాఠశాలలను కాంప్లెక్స్ చైర్మన్ జడ్పిహెచ్ఎస్ తెల్లబల్లి పాఠశాల లను శనివారం ప్రధానో పాధ్యాయురాలు జి .పద్మావతి సందర్శించారు. మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. బియ్యం ఏ విధంగా ఉన్నాయి పరిశీలించారు. అన్నమును, కూర ను కూడా పరిశీలించి అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం వడ్డించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు.వారి వెంట సి ఆర్ పి నందిగామ రామారావు ఉపాధ్యాయులు భాస్కర్ కోటయ్య ఉన్నారు.

## ఆలయానికి రూ.51, 116 విరాళం

*నడిగూడెం, నవంబర్ 30, ప్రభాతవార్త.*



నడిగూడెంలో శ్రీ కోదండరామస్వామి దేవాలయానికి అనుబంధంగా నిర్మిస్తున్న సీతారామ కళ్యాణ మండపానికి నారాయణగూడ వాస్తవ్యులు ఊటుకూరు నాగేశ్వరరావు ఝాన్సీ లక్ష్మి దంపతులు రూ.51,116 లు శనివారం విరాళంగా అందజేశారు. దాతలను ఆలయ కమిటీ అధ్యక్షుడు భవిరిశెట్టి వెంకటరత్నం ప్రధాన కార్యదర్శి కొండా వెంకట సత్యనారాయణ గుప్తా కోశాధికారి వందలకు సూర్యప్రకాష్ రావులు అభినందించారు. దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేయాలని కోరారు. కళ్యాణ మండపం నిర్మాణం త్వరగా పూర్తి చేసేందుకు సహకరించాలన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

**నడిగూడెం, నవంబర్ 30, ప్రభాత వార్త.** మండలంలోని రత్నవరం ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యా ర్థులు ఉపాధ్యా యులుగా వ్యవహరించిన తీరు ఆకట్టుకుంది. విద్యా ర్థులు వివిధ పదవులలో



చక్కగా విధులను నిర్వర్తించారు. ఉపాధ్యా య వృత్తిలో ఉన్న నిబద్ధత విద్యార్థులకు అవతమయింది. ముగింపు సమావేశంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. వృత్తి విలువలను పెంపొందించాలని, విద్యార్థులంతా ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయులు రజని, వెంకటాచారి, నరేంద్ర, ప్రమీల, నారాయణ రావు, కృష్ణవేణి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని తహశీల్దార్ తనిఖీ

అనంతగిరి నవంబర్ 30 ప్రభాత వార్త :



మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని శనివారం స్థానిక తహశీల్దార్ హిమ బిందు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా వసతి గృహాల్లో విద్యార్థులకు అందుబాటులో ఉన్న సదుపాయాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల బస చేసే గదులు, మరుగు దొడ్లు, వంటగదిలో వండిన భోజనం, కూరలు పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన సదు పాయాలను వ్యార్డెన్ రవిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ హిమబిందు మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివి సమాజానికి మంచి గుర్తింపు తీసుక రావాలని సూచించారు. వారి వెంట జూనియర్ అసిస్టెంట్ సాయినాథ్ ఉన్నారు.

## పౌర హక్కులపై అవగాహన అవసరం

ఎస్సై నవీన్ కుమార్



**అనంతగిరి నవంబర్ 30 ప్రభాత వార్త:** పౌర హక్కులపై అవగాహన అవసరం రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవ గాహన కలిగి ఉండాలని ఎస్ఐ నవీన్ కుమార్ అన్నారు. శనివారం మండలం లోని లక్కవరం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి ప్రజలకు రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రజలకు అవ గాహన కల్పించారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. గ్రామంలో కుల మతాలకు అతీతంగా అందరూ కలి ఉండాలని, ఎవరు కూడా కులం, మతం పేరిట దూషించడం చేయవద్దని సూచించారు. కుల వివక్ష లేకుండా గ్రామం లో అందరూ సోదర భావంతో కలసి మెలసి ఉండాలన్నారు. గ్రామంలో అంటరాని తనం వంటి అమానుషమైన చర్యలకు పాల్పడే వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నరసింహారెడ్డి సేవలు అభినందనీయం

మండల విద్యాధికారి అంబటి అంజయ్య



**కట్టంగూర్, నవంబర్ 30, ప్రభాతవార్త** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కసిరెడ్డి నరసింహారెడ్డి పదవీ విరమణ కార్యక్రమం శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు అంబటి అంజయ్య పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు మాట్లాడుతూ 39 సంవత్సరాల సర్వీసులో వేలాదిమంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి వారు ప్రయోజకులు కావడానికి ఎంతో దోహదపడ్డారని నర్సింహారెడ్డి సేవలను కొనియాడారు. విద్యార్థికి ఉపాధ్యాయుడికి ఉన్న బంధం విడదీయరానిదని వారి ఆయురారోగ్యాలతో, ప్రశాంత జీవితం గడపాలన్నారు.

## సిసిరోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలి

**నార్కట్‌పల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త** మండలంలో నార్కట్‌పల్లి నుండి మాండ్ర వరకు సిసి రోడ్డు మరియు నార్కట్‌పల్లి ఊరు మయట జాలులో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టి గ్రామస్థుల ప్రయాణ ఇబ్బందులను తొలగించాలని గ్రామ పంచాయితీ పరిధిలోని చౌటబావి గ్రామస్తులు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్య క్రమంలో మాజీ జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, లింగాల రాములు, మాండ్ర , చౌటబావి గ్రామస్థులు పాల్గొన్నారు.

## కార్తీక వన మహా సమారాధన కార్యక్రమం లో పాల్గొన్న ఎంపీ రఘువీర్ రెడ్డి

ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 30



నాగార్జునసాగర్ కార్తీక మాసం సందర్భంగా పైలాన్ కాలనీ కోదండ రామాలయం దర్శించుకున్న నల్గొండ జిల్లా ఎంపీ రఘువీర్ రెడ్డి, ఆలయ అర్చకులు ఎంపీ కి ప్రత్యేక పూజలు పూజలు నిర్వహించారు, శనివారం నందికొండ మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు మరియు నందికొండ మున్సిపల్ చైర్మన్ తిరుమల కొండ అన్నపూర్ణ, ఆధ్వర్యంలో వనసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ రఘువీర్ రెడ్డి, పాల్గొన్నారు, ఈ సందర్భంగా స్వాములకు మరియు పట్టణ ప్రజలకు చైర్మన్ అన్నపూర్ణ వన మహా సమారాధన నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అనుముల వ్యవసాయ మార్కెట్ యాడ్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి నందికొండ మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆదాసు నాగరాణి విక్రమ్, తిరుమలగిరి మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, నందికొండ పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అధినేతను కలిసిన చిరుమర్తి

క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



**నార్కట్‌పల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త** క్షేత్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సూచించినట్లు నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య తెలిపారు. కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని" దీక్షా దివస్ " సంద ర్భంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుత పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించి పార్టీ అభ్యర్థుల గెలుపు కృషి చేయాలని సూచించారని తెలిపారు. భవిష్యత్తులో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలను కాపాడుకోవాలని తెలిపారని అన్నారు.

## ఇచ్చిన హామీ మేరకు నూతన మండలం ఏర్పాటు చేయాలి

నార్కట్‌పల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు స్థానిక ఎమ్మెల్యే మరియు మంత్రి అమ్మనబోలు మండలంను ఏర్పాటు చేయాలని అమ్మనబోలు బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నూతన మండల కేంద్రాలను ప్రకటిస్తున్న నేపథ్యంలో జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంలు ఎన్నోఏళ్ళుగా ప్రజలు పోరాటం చేస్తున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని వారి ఆకాంక్షను గుర్తించిన గత ప్రభుత్వం 27.09.2023 న 8 గ్రామాలతో కూడిన అమ్మనబోలు మండల కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేసి అక్టోబర్ 12 2023వరకు అభ్యంతరాలకు గడువిచ్చిందని, అదే సమయంలో రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో మండల ఏర్పాటు ప్రక్రియ తుది నోటిఫికేషన్‌కు ఆటంకం ఏర్పడిందని, ప్రస్తుతం రాష్ట్రంలో నూతన మండలాల ఏర్పాటు నేపథ్యంలో ప్రజల కోరిక మేరకు అమ్మనబోలు మండల ఏర్పాటు ప్రక్రియకు సంబంధించిన తుది నోటిఫికేషన్‌ను జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే అమ్మనబోలు మండల సాధన సమితి ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ సిద్ధం చేస్తామని హెచ్చరించారు.

## మండల పూజ ఆహ్వాన పత్రిక అందజేత

**నార్కట్‌పల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త** నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప దేవస్థానంలో ఈ నెల 11న నిర్వహించనున్న మండల పూజా మహోత్సవ కార్యక్రమ ఆహ్వానపత్రికను ఆలయ నిర్వాహకులు, గురుస్వాములు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంకు అందజేశారు. కార్యక్రమంలో గురుస్వాములు బెల్లి వెంకన్న, మట్టిపల్లి యాదగిరి, సట్టు సత్తయ్య, పుల్లెంల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కుర్చీలు వితరణ

చిట్యాల రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త :



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన నర్రా జనార్దన్ రెడ్డి శనివారం 20 కుర్చీలను వితరణ చేశారు. పాఠశాలలో తగినన్ని కుర్చీలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకుని తన సొంత డబ్బులు వెచ్చించి ఉపాధ్యాయులు, పలువురు కూర్చునేందుకు వీలుగా కుర్చీలు సమకూర్చారు. ఈసందర్భంగా ఆయనను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## సౌమ్య విద్యామందిర్ లో ఎల్లో కలర్ డే

చిట్యాల రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త :



చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో శనివారం ఎల్లో కలర్ (పసుపు రంగు) దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు విద్యార్థులు పసుపు రంగు దుస్తులు ధరించారు. పసుపు రంగుకు సంబంధించిన వస్తువులను, ప్రత్యేకంగా తయారు చేసిన ఆకృతులను, ఆహార పదార్థాలను ప్రదర్శించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు పసుపు రంగు విశిష్టతను తెలిపారు. విద్యార్థులకు పసుపు రంగుపై అవగాహన కల్పించేందుకు, వారిలోని నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. అనంతరం ఫుడ్ ఫెస్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఇంటి వద్ద స్వయంగా వంటకాలు చేసుకుని వచ్చి పాఠశాలలో ప్రదర్శించారు. తాము తయారు చేసిన వంటకాల తయారీ విధానం, వాటిలో లభించే పోషక విలువలను వారు వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల వంటకాలను రుచి చూసి అభి నందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో హత్యకేసును ఛేదించిన పోలీసులు

నార్కట్‌పల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త

హత్య జరిగిన 24 గంటల్లో కేసును ఛేదించి నిందితుణ్ణి పట్టుకుని రిమాండ్‌కు తరలించారు నార్కట్‌పల్లి పోలీసులు. శుక్రవారం మండలంలోని నెమ్మాని గ్రామంలో చోటుచేసుకున్న హత్య కేసులో ప్రధాన నిందితునిగా భావించిన మృతుడు బక్కతట్ల లింగయ్య కుమారుడు బక్కతట్ల మల్లేష్ పరారీలో ఉండగా శనివారం అతనిని అరెస్టు చేసినట్లు నార్కట్‌పల్లి సిఐ నాగరాజు, ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. శనివారం పోలీస్‌స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కుటుంబ కలహాల నేపథ్యంలో తండ్రి తన కుటుంబ సభ్యులను వేధిస్తూ ఉండడమే కాకుండా తాను చేసుకున్న కులాంతర వివాహ ఇష్టం లేక మరింతగా వేధించడం, పంట డబ్బు మొత్తం స్వయంగా ఖర్చు చేసుకుంటూ తన తల్లిని ఇష్టం వచ్చినట్లు కొడుతూ ఉండటం వంటి విషయాలను తట్టుకోలేక మానసిక ఒత్తిడికి గురైన బక్కతట్ల మల్లేష్ తన తండ్రిని చంపాలని ఆవేశంతో వ్యవసాయ భూమి వద్దకు వెళ్ళి వైర్‌తో తండ్రి గొంతు బిగించి ఊపిరాడకుండా చేసి చంపినట్లు నేరాన్ని ఒప్పుకున్నట్లు వారు తెలిపారు. నిందితుణ్ణి అరెస్టు చేసి రిమాండుకు పంపినట్లు తెలిపారు.



# చెరువుల లింకు నాళాలను పునరుద్ధరించాలి

..వర్షపు చినుకును ఒడిసిపట్టి చెరువులకు మళ్లించాలి

.. చిన్న నీటి వనరుల పటిష్టతకు సమగ్ర ప్రణాళిక

...ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



**మునుగోడు,30నవంబర్,ప్రభాతవార్త:** మునుగోడు నియోజకవర్గంలో చిన్ననీటి వనరులను పటిష్ట పరిరచడానికి సమగ్రమైన కార్యాచరణ రూపొందించి పనులను మొదలుపెట్టాలని స్థానిక శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.హైద్రాబాద్‌లోని తన నివాసంలో నీటిపారుదల శాఖ అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. అత్యధిక ఫ్లోరైడ్ ఉన్న ప్రాంతం మునుగోడు నియోజకవర్గమని, ఇక్కడ కురిసే ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి చెరువులకు మళ్లించి నట్లయితే భూగర్భజాలలు పెరిగి వ్యవసాయం కొంత మెరుగుపడే అవకాశం ఉందని ఆయన అన్నారు. నియోజక వర్గంలో ఉన్న 669 చెరువుల్లో గొలుసుకట్టు చెరువులకు నీరు ఫీడర్ ఛానల్‌లను పటిష్టం చేయడంతోపాటు ఆయా చెరువుల్లో పేరుకుపోయిన పూడిక తీయడం, కట్టలను పటిష్టం చేయడం వంటి పనులు విడతలవారిగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఇందుకోసం డిసెంబర్ నెలలో చెరువులను పటిష్టం చేయడానికి సైట్ సర్వే పూర్తి అంచనాలు రూపొందించాలని ,జనవరి నుండి జులై మాసం ఆరు నెలలల్లో ఎంపిక చేసిన చెరువులను పటిష్టం చేయాలన్నారు.వర్షాకాలానికి ముందే ప్రణాళికలు ఉండాలని సూచించారు.భూగర్భజలాల పెంచడానికి చెరువులతో పాటు మట్టితో నిర్మించే మినీ చెక్‌డ్యాం నిర్మాణలను చేపట్టాలన్నారు. వాగులపై ఎన్ని చెక్‌డ్యాంలు, వెల్మకన్నె, శేషులేటివాగు ఫీడర్ ఛానల్ పనుల పునరుద్ధరణ, గొలుసుకట్టు చెరువులతోపాటు మిగతా చెరువుల్లో నీటిని నింపడానికి కావలసిన వనరులు చేపట్టాల్సిన పనులపై ఈ సమీక్ష సమావేశంలో చర్చించారు. మండలాలవారిగా కమిటీలు ఏర్పాటు చేస్తామని ,కమిటీల ద్వారా నీటిపారుదల శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటే వర్షాకాలం సమయానికి ఎంపిక చేసిన చెరువులను నిర్ధేశిత సమయంలో పూర్తి చేసేలా అధికారులు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. మును గోడు నియోజవకర్గ వ్యాప్తంగా ఉన్న 669 చెరువులను పటిష్ట పరచాలని అన్నారు.ఈ సమావేశంలో నల్లగొండ జిల్లా నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజనీర్ వి.అజయ్‌కుమార్, ఎస్ఈలు వెంకటేశ్వర్లు, శ్రీధర్, ఈఈలు మనోహర్, ఎలమందయ్య, రాములుతో పాటు ఆయా మండలాల డిఈలు ,జెఈలు పాల్గొన్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో సత్తా చాటిన గాంధీజీ విద్యార్థులు


...అభినందించిన ఎంఈవో



**చండూరు,30నవంబర్,ప్రభాతవార్త:** తెలంగాణ జన విజ్ఞాన వేదిక ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలు-2024 కార్యక్రమంలో భాగంగా బాల బాలికల విద్య,విజ్ఞానం వికాసం కోసం గత వారం నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో స్థానిక గాంధీజీ విద్యాసంస్థలకు చెందిన పందిరి శివప్రియ(10వ తరగతి),శిరంశెట్టి అక్షర(9వ తరగతి),ఎం.ఇందు(8వ తరగతి) ముగ్గురు విద్యార్థులు మొదటి స్థానం సాధించి ఈ నెల 28వ తేదీన నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొని జిల్లా స్థాయిలో తృతీయ స్థానం సాధించారు.విజేతలను శనివారం మండల విద్యాధికారి ఉట్కూరి సుధాకర్‌రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఈ టాలెంట్ టెస్ట్‌లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.నల్లగొండ జిల్లాలో మండల స్థాయిలో విజేతలైన 86 పాఠశాల విద్యార్థులు పాల్గొనగా, గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు తృతీయ స్థానం సాధించారని మండల విద్యాశాఖ తరుపున విద్యార్థులను,వారి తల్లి దండ్రులను, గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను అభినందిస్తున్నామని తెలిపారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండేలా తమ పాఠశాలలు తీర్చిదిద్దుతున్నాయని, భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని,దానికి తగిన విదంగా కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, రఘు, సురేష్,ప్రిన్సిపల్స్ సత్య నారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీరభద్రస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే సతీమణి ప్రత్యేక పూజలు

*చండూరు/గట్టుప్పల,30నవంబర్,ప్రభాతవార్త:*



గట్టుప్పల మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ ఉప్పలగట్టు వీరభద్రస్వామి దేవాలయంలో దేవస్థాన మహోత్సవ ప్రత్యేక పూజా కార్యక్రమం శనివారం నిర్వహించారు.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సతీమణి లక్ష్మి పాల్గొని దేవాలయంలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.వీరభద్రస్వామి ఆశిస్సులతో మండలంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె కోరుకున్నారు.ఈ పూజా కార్యక్రమంలో వివిద గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామని జగన్నాథం, జిల్లా పార్టీ నాయకులు యాదగిరిరెడ్డి,పార్టీ కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలి

..కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి



**చింతపల్లి,30నవంబర్,ప్రభాతవార్త:**ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజి చైర్మన్,చింతపల్లి మాజి జెడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు.శనివారం చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో పెద్దమ్మతల్లికి, మత్యాలమ్మతల్లికి మకర తోరణాల ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు పాల్గొన్నారు.మకర తోరణాల దాతలు దెంది శోభ వెంకట్‌రెడ్డి,దెంది వినోదమ్మ జంగారెడ్డిలకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని అన్నారు గత పది సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందించిందని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు.ఈ సారికూడా నిర్విఘ్నంగా ప్రభుత్వ పథకాలు అన్ని అంది, ప్రభుత్వ కార్యకలాపాలకు ఆటంకం లేకుండా కొనసాగాలని మనసారా ఆ భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండేలా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి శివ స్వాములు, నక్కమోని పరమేష్, కేతావత్ జగన్‌నాయక్, శ్రీను నాయక్, పరమేష్ నాయక్, అనంతుల మల్లేష్, అనంతుల కాటమయ్య, శ్రీకాంత్, శివ,వెంకట్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నారయ్య, గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.




# తరలి వెళ్లిన అన్నదాతలు

*మునుగోడు,30నవంబర్,ప్రభాతవార్త:*



మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూర్ మండలంలోని అమిస్తాన్‌పూర్‌లో నిర్వహిస్తున్న రైతు పండుగ సదస్సుకు మండలంలోని వివిద గ్రామాల రైతులు శనివారం తరలి వెళ్లారు.మండల వ్యవసాయశాఖ అధికారిణి పద్మజ ఆకుపచ్చ జెండా ఊపి రైతులు వెళుతున్న బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమిస్తాన్‌పూర్‌లో రాష్ట్ర స్థాయి రైతుపండుగ సదస్సులో రైతులకు అవసరమైన 150 రకాల ప్రదర్శనలు ఉంటాయన్నారు. వ్యవసాయానికి వినియోగించే అధునాతన పరికరాలను ప్రధర్శించడం జరుగుతుందని తెలిపారు. రైతు సదస్సులో పాల్గొన్న రైతులకు అధునాత వ్యవసాయ పద్ధతులను అవగాహన చేసుకోవడం సులభతరం అవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించిన ఈ కార్యక్రమంలో మండలంలోని వివిద గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు వజీద్,నర్సింహ్మలు పాల్గొన్నారు.

# గిరిజాతి వృషభాన్ని ఆంబోతుగా సమర్పణ

*చండూరు రూరల్,30నవంబర్,ప్రభాతవార్త:*



హైద్రాబాద్‌కు చెందిన శ్రీ లక్ష్మినారాయణ సేవా సమితి ,దివ్య చక్ర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్స్ దివ్య భవాని,వెంకటరమణ చక్రవర్తుల దంపతులు ద్వారక క్షేత్రంనుండి తీసుకువచ్చిన గిరిజాతి వృషభాన్ని చండూరు మండలం పరిధిలోని చామలపల్లి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోసేవ ద్వారా సిరిసంపదలు పొందుతూ , ఆయురారోగ్యాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలనే ధ్యేయంతో అరుదైన జాతికి చెందిన వృషభాన్ని సమర్పించడం జరిగిందని తెలిపారు.ఈ వృషభాన్ని గ్రామ ప్రజలందరూ తమ ఇంటి మనిషిగా చూసుకోవాలని వారు పిలుపునిచ్చారున.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు,గ్రామస్తులు సిఎ వెల్దండ కొండల్‌రెడ్డి,దేవాలయ కమిటి సభ్యులు మర్ల రమేష్,గ్రామస్తులు ముదిగొండ ఆంజనేయులు, మేక రాజవర్ధన్‌రెడ్డి,వెల్దండ శ్రీనివాస్‌రెడ్డి, గోళ్లూరి శేఖర్,గోళ్లోరి వెంకటేశం,నేర్లకంటి వెంకటయ్య, పెందోట ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్ మీటింగ్‌కు తరలిన రైతన్నలు

**చండూరు,30నవంబర్,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం మహబూబ్‌నగర్ జిల్లా బూత్పూర్‌లో నిర్వహిస్తున్న రైతు పండుగ సదస్సుకు మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి



చెందిన రైతులు,పలువురు కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు.ఈ కార్యక్రమంలో గుండ్రపల్లి మాజి సర్పంచ్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, ఇందిరమ్మ గ్రామకమిటీ సభ్యులు కురుపాటి గణేష్,కాసాల పాండురంగారెడ్డి, మాజి గ్రామశాఖ అధ్యక్షులు,ఇందిరమ్మ గ్రామకమిటీ సభ్యులు భూతరాజు యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీగల చంద్రశేఖర్,వందనపు నరేందర్,కురుపాటి పెద్ద భిక్షమయ్య,టేకుల యాదగిరిరెడ్డి, ముచ్చపోతుల శ్రీరాములు,భూతరాజు జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని విద్యార్థి సంఘాల బంద్

*నకిరేకల్ ప్రభాత వార్త నవంబర్ 30*



తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్, సంక్షేమ హాస్టల్స్ ల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని, నాసిరకం వంట సరుకులు వాడటం మూలంగా రాష్ట్ర వ్యాప్తంగా అస్వస్థతకు గురైన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, విద్యాశాఖ కు మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన ప్రభుత్వ పాఠశాలల బంద్ పిలులో భాగంగా శిదీళీగీ ళీనీ। సంఘాల ఆధ్వర్యంలో నకిరేకల్ శనివారం బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా శిదీళీగీ జిల్లా బాద్యులు అంబటి చిరంజీవి, ళీనీ। డివిజన్ కార్యదర్శి ముస్కు రవీందర్ లు మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల సంక్షేమం పై శ్రద్ధ లేదని అన్నారు. మధ్య దళారులకు కాంట్రాక్ట్ లు ఇవ్వడం మూలంగా నాసిరకం వంట సరుకులు సరఫరా చేస్తున్నారని, దీనితో విద్యార్థులకు ఫుడ్ ఫాయిజన్ అయ్యి అస్వస్థతకు గురవుతున్నారని అన్నారు. ప్రపంచ ఆరోగ్య, ఆకలి సూచిక ప్రకారం ప్రతి విద్యార్థికి 26 వందల క్యాలరీలు శక్తిని అందించే ఆహారం అందించాలని తెలిపినప్పటికి పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నారని అన్నారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ ను నిర్వీర్య పరిచే కుట్రలో భాగమే పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారని మండిపడ్డారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, మెనూ పాటించాలని, ప్రతినెల మెస్ చార్జీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శిదీళీగీ నాయకులు పిట్టల అనిల్, సతీష్, రమేష్ ళీనీ। నాయకులు కత్తుల గోపిచంద్, రాజు, దొడ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో జరుగు బహిరంగ సభలను జయప్రదం చేయండి

జిల్లా కార్యదర్శి సభ్యురాలు కందాల ప్రమీ



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 30** నకిరేకల్ మండలం చందంపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఇంటింటి ప్రచారం చేయడం జరిగినది మిరియాల గూడెం లో రెండవ తారీఖు నాడు జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయుటకు ఇంటింటి ప్రచారము జన సమీకరణ కోసం ప్రచారం చేయడం జరిగినది ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కామ్రేడ్ కందాల ప్రమీల మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటినుండి అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు పారిశ్రామిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని తీవ్రంగా దివాలా తీయించాయి విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షల మారాయి ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయి నిరుద్యోగం అవినీతి ధరలు ఇళయతాండం చేస్తున్నాయి గత ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలో ఉన్న భాజాపా ప్రభుత్వం అంబానీ ఆదానీ లాంటి బడా కార్పోరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మేస్తుంది క్రమంగా ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుకరిస్తుంది ప్రజా సంపదను కార్పొరేట్ వ్యక్తులకు దోచిపెడుతుంది కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను చట్టాలను కేంద్ర ప్రభుత్వము కాలరాస్తుంది గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లా కాకుండా తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు చేసినా మిగిలిన వాగ్దానాలను కాకుండా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తేవడానికి పోరాటాలు చేస్తుంది ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని కోరుతున్నాము గీతా చేనేత గొర్రెలు మేకల పెంపక దారులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి ప్రజా సంక్షేమం అభివృద్ధితోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తు మిర్యాలగూడలో జరుగు సిపిఐఎం నల్గొండ జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ మండల కమిటీ సభ్యులు పాలడుగు పరమేష్ గాధ గోని అంజయ్య పొనుగోటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు 20,000 రూపాయల ఆర్థిక సహాయం

అందజేసిన ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నేత బచ్చుపల్లి గంగాధర్ రావు



**నకిరేకల్ ప్రభాతవార్త నవంబర్ 30** నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో తన ఆత్మీయులు బొల్లెదు బీక్షంమరియు మేడిపల్లి పిచ్చయ్య ఇటివలే అకాల మరణంచెందగ, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి అన్ని విధాల అండగా వుంటానని భరోసానిచ్చి తక్షణ ఖర్చుల నిమిత్తం చెరోక పదివేలు మొత్తం ఇరవైవేయిల రూపాయల ఆర్థిక సహాయం అందించిన తీబిళి (ఈకార్యక్రమంలో) శ్జ్రి డైరెక్టర్ గొడ్డేటి సైదులు ,మాజీ వార్డు సభ్యులు పెరుమాళ్ళ నాగయ్య ,గ్రామ కాంగ్రెస్ పార్టీ బాధ్యులు పూల శ్రీకాంత్ ,గ్రామ పెద్దలు బొల్లెదు లక్ష్మయ్య గాధరి రాఘవులు ,బొల్లెదు అంజయ్య ,నకిరేకంటి అంజయ్య కొప్పుల వెంకన్న పేరుమాళ్ళ హనుమంతు ,చింతపల్లి రాజు ,కందికంటి శ్రీను ,కల్లేం ఈదయ్య ,కంచర్ల ఈశ్వరాచారి ,రాచమళ్ళ జానయ్య ,సిద్దోజి సైదాచారి ,బొస్క శంకర్ ,మేడిపల్లి సోమయ్య ,బొల్లెదు నాగరాజు ,పెరుమాళ్ళ రాజేష్ మేడి విక్రమ్ కందికంటి మాహేష్ ,మంద నాగయ్య పాల్గొన్నారు.

# బిజెపితోనే దేశ భద్రత సాధ్యం

**చిట్యాల, నవంబర్ 30, ప్రభాతవార్త** దేశభద్రత బిజెపితోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ అన్నారు. శనివారం పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. దేశాన్ని అన్ని రంగాల్లో ప్రపంచంలో దీటుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి, బీజేపీ పార్టీకి అండగా నిలవాలని కోరారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ లీగల్ సెల్ ఇంచార్జ్ గుండాల నరేష్ గౌడ్, పార్టీ జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్, కన్నెబోయిన మహలింగం యాదవ్, వెల్దుర్తి రాజు చారి, నారబోయిన నరసింహ యాదవ్, బాస్పోజు రాము ఉన్నారు.



# కుటుంబ సభ్యులను పరామర్శించిన దైద రవీందర్

*కేతేపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండలం బండపాలెం గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మాజీ కాంగ్రెస్ పార్టీ ఉప సర్పంచి వంగూరి ఇద్దయ్య ఇటీవల గుండెపోటుతో మరణిచంగా శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వారి స్వగ్రామానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.




# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జడ్పీ సీఈవో


*చిట్యాల రూరల్, నవంబర్ 30, ప్రభాతవార్త :*



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నల్లగొండ జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలోని పరిసరాలు, వంటగది, మధ్యాహ్న భోజనంను ఆయన పరిశీలించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మమేకమై చదువుపై వారికి గల ఆసక్తి, పాఠశాలలో విద్యాబోధన, అమలు చేస్తున్న భోజనం మెనూపై ఆరా తీశారు. మెనూ నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులను అందించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

*కేతేపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:*



కళ్యాణ లక్ష్మి చెక్కులను శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12లక్షల 91వేల చెక్కులను కేతేపల్లి మండలానికి చెందిన 40 మంది లబ్దిదారులకు అందజేశారు. దాదాపు 500పైన చెక్కులను 1కోటి 10లక్షల చెక్కులను రెండు రోజుల నుండి పంపిణీ చేశారు. గతంలో దరఖాస్తు పెట్టుకున్న వారిని కూడా ఇవ్వడం జరిగింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చాక ఉచిత బస్సు,కరెంట్, ఉచిత గ్యాస్ లాంటి పథకాలు అమలు చేస్తున్నా మన్నారు.మన నియోజకవర్గంలో 30వేల మందికి రైతు రుణమాఫీ జరిగింది.సంక్రాంతి నాటికి ఎకరానికి రూ. 7500 రైతుబంధు ఇసా మన్నారు. గడిచిన ప్రభుత్వం ఒక్క రేషన్‌కార్డు, కొత్త ఫించన్లు ఇవ్వలేదు. సొంతజాగ ఉన్న ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లకు రూ. 5లక్షలు ఇచ్చి నిర్మాణం చేపడుతామన్నారు. కెటిఆర్, హరీష్‌రావు నిత్యం ముఖ్యమంత్రి పైన అసత్య ఆరోపణలు చేస్తున్నారు. మూసీ ప్రక్షాళన చేస్తుంటే మూసీని అడ్డుకునే ప్రయత్నం బిఆర్ఎస్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ సభకు హాజరైన బడుగుల శ్రీనివాస్ యాదవ్

**కేతేపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:** భీమారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లింగయ్య ఉద్యోగ విరమణ అభినందన సభకు మాజీ సర్పంచ్, మాజీ ఎంపిపి బడుగుల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. వీరితో పాటు చిమట రవి, చిమట సతీష్, నెమ్మది బాలకృష్ణ, పజ్జూరి విష్ణు, ఎర్రబోయిన శివ, ఏర్పుల నవీన్, పొలగాని గోపి తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన దేవరకొండ డీఎస్పీ గిరిబాబు

*కొండమల్లేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త :*

కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని పరిసరాలు, స్థితిగతులు, రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్, పోలీస్ స్టేషన్ రికార్డులు తనిఖీ చేసిన దేవరకొండ డిఎస్పి గిరిబాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు ఎల్లప్పుడు ప్రజలకు అందు బాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు.కమ్మునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్య కలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక,పి.డి.యస్ రవాణా లాంటి



వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. ప్రతి ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సీఐ ధనుంజయ, ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదవాలి

### జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కోటేశ్వరరావు

**కట్టంగూర్, నవంబర్ 30, ప్రభాతవార్త** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలంటే కష్టపడి చదువు కోవాలని, సబ్జెక్ట్ పరంగా తమకున్న సందే హాలను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులతో చర్చించి సందేహాలను నివృత్తి చేసుకొని మంచి గుణాత్మక విద్యను పొందడానికి కృషి చేయాలని పరిశ్రమల శాఖ జిల్లా అధికారి, మండల ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు అన్నారు. ఈమేరకు శనివారం మండల విద్యాధికారి అంబటి అంజయ్యతో కలిసి చిన్నపురిలోని జ్యోతిరావు పూలే బీసీ బాలికల ఆశ్రమ పాఠశాలతోపాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దుగినెనెల్లి పాఠశాలను ఆకస్మికంగా సంద ర్శించారు. తొలుత చిన్నపూరి బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థిలకు వివిధ సబ్జెక్టులపై ప్రశ్నలు అడిగారు. బాలికలతో ప్రభుత్వ పరంగా అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.



భోజనం తదితర విషయాలపై విద్యార్థులతో ఉపాధ్యాయులతో చర్చించారు. స్టోర్ రూమ్ అలాగే వంటశాలను పరిశీలించారు. పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని, నాణ్యమైన రుచికరమైన పౌష్టికాహారంలో అందించాలని, ఏమన్నా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. విద్యారు లకు సంబంధించి భోజన విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దు అని ఆయన నిర్వాహకులకు, సంబంధిత ప్రిన్సిపాల్ కు సూచించారు.

# డిఈవోపై విజిలెన్స్ ఎంక్వైరీ నిర్వహించాలి

### ...డైరెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఎడ్యుకేషన్ కమీషనర్‌కు ఫిర్యాదు

### ...గుర్రం వెంకటరమణ



**చింతపల్లి,30నవంబర్,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి మీద విజిలెన్స్ ఎంక్వైరీ జరిపించాలని కోరుతూ శనివారం చింతపల్లి మండల కుర్మేడు గ్రామానికి చెందిన హైకోర్టు అడ్వకేట్ గుర్రం వెంకటరమణ డైరెక్టర్ ఆఫ్ స్కూల్స్ ఎడ్యుకేషన్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొల్లారం భిక్షపతి 2019నుండి నల్లగొండ జిల్లా విద్యాశాఖ అధికారిగా కొనసాగుతూ అనేక అక్రమాలకు పాల్పడ్డారన్నారు.నాటినుండి జిల్లాలో జరిగిన అక్రమ డిప్యుటేషన్‌లపైన అనేకమార్లు పత్రికల్లో వార్త కథనాలు ప్రచురితం అయినా అధికారుల స్పందన లేదన్నారు.స్వయంగా జిల్లా విద్యాశాఖ కార్యాలయం అక్రమ డిప్యుటేషన్‌లకు నిలయంగా మారిందని, టీచర్లు,గెజిటెడ్ హెడ్మాస్టర్లు సంవత్సరాల తరబడి ఆఫీసులో తిష్టవేసుకుని ఉన్నారని అన్నారు. జిల్లాలో జరిగిన అక్రమ డిప్యూటేషన్‌ల గురించి 2023 ఆగష్టులో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారన, పలు వార్త పత్రికల్లో రావడం జరిగిందన్నారు అక్రమ డిప్యుటేషన్‌ల విషయంలో లోకాయుక్త తెలంగాణలో రెండు ఫిర్యాదులు ప్రస్తుతం విచారణలో ఉన్నాయని తెలిపారు.2024 జూన్‌లో జరిగిన టీచర్ల బదిలీల్లో తప్పుడు ద్రువ పత్రాలు సమర్పించి స్పౌజ్ పాయింట్స్ ఉపయోగించుకుని కొంతమంది టీచర్లు స్పౌస్ దగ్గరగా ఉన్న పాఠశాలకు వెళ్లటం జరిగింద న్నారు. కాగా గత అక్టోబర్ నెలలో కొంతమంది టీచర్లను సస్పెండ్ చేసి తిరిగి వారం రోజుల్లోనే పునర్ నియామకం చేశారని,అంటే వారు ఏ తప్పు చేయలేదని అర్థమా, లేక డిఈవో వారి దగ్గర డబ్బులు వసూలు చేసి తప్పులు మాఫీ చేశారా అనే ప్రశ్న ప్రశ్నార్థకంగానే మారిందన్నారు 2019నుండి ఇప్పటివరకు జిల్లాలో జరిగిన టీచర్ల సస్పెన్షన్‌లు, పునర్నియామకాలు డీఈవో,ఆ టీచర్ల మద్య జరిగిన డబ్బు లావాదేవీలు, డీఈవో బ్యాంకు అకౌంట్ స్టేట్‌మెంట్లను ,ఫోన్ కాల్ స్టేట్‌మెంట్లను పరిశీలించి విఇజలెన్స్ ఎంక్వైరీ జరిపించాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల బంద్ విజయవంతం

**చింతపల్లి,30నవంబర్,ప్రభాతవార్త:** చింతపల్లి మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం అయ్యిందని ఏఐఎస్ఎఫ్ డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ షంషొద్దీన్ అన్నారు.గురకుల, సంక్షేమ హాస్టళ్లు , జిల్లా పరిషత్ ,ప్రాథమిక పాఠశాలల్లో మద్యాహ్న




భోజనంలో నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ వరుస ఘటనలపై సిఎం రేవంత్‌రెడ్డి బాధ్యత వహించాలని,రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు శనివారం బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు. విద్యాశాఖ మంత్రి లేకుండా సంవత్సరం పాలన విద్యావ్యవస్థపై సమీక్ష లేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ చింతపల్లి మండల అధ్యక్షుడు వలవోజు శివ, నాయకులు ఎర్ర చిన్న ,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభకు తరలిన మండల రైతులు

**కట్టంగూర్, నవంబర్ 30, ప్రభాతవార్త** మహబూబ్ నగర్ లో జరిగే రైతు పండుగ కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశాల మేరకు కట్టంగూర్ మండలం నుంచి రైతులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ ఆదర్శ రైతు రెడ్డిపల్లి వీరస్వామి, ఎరుకల సైదులు, మైనం దేవేందర్, గుండు రాంబాబు, చింతల వెంకటరెడ్డి, వనం మైసయ్య, వనం నరసింహ, వెంకన్న , నరేష్ ,చిలుముల సైదులు, నంద్యాల అంతిరెడ్డి , దెండే శీను , బండారు ఎల్లయ్య, వెంకటరెడ్డి , నిమ్మనగోటి లింగస్వామి, కట్టకుంట్ల రవి రైతులు పాల్గొన్నారు.



## నల్లగొండ



# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

### ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి

### నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,

### దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీందర్ కుమార్



**పెద్ద అడిశర్లపల్లి 30 నవంబర్ ప్రభాతవార్త:** ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీందర్ కుమార్ అన్నారు.శనివారం పిఏపల్లి మండలం గడ్డమీది తండాలో శ్రీ రాదాకృష్ణ దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే రవీందర్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్లుగురి వల్లపు రెడ్డి,మునగాల అంజి రెడ్డి,మాజీ సర్పంచ్ రమావత్ రవి,మద సుధాకర్ గౌడ్,బోడ్డుపల్లి మహేందర్,కర్నాటి రవి,కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

### కట్టంగూర్ ఎస్.ఐ. రవీందర్



**కట్టంగూర్, నవంబర్ 30, ప్రభాతవార్త** లోక్ అదాలత్ ల ద్వారా న్యాయ వివాదా లను సత్వరమే పరిష్కరించు కోవచ్చునని కట్టంగూర్ సబ్ ఇన్ స్పెక్టర్ యం.రవీందర్ పేర్కొన్నారు. ఈమేరకు ఆయన కట్టంగూరు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిసెంబర్ 14వ తేదీన అన్ని న్యాయస్థానాల్లో జాతీయ లోక్ అదాలత్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు. కోర్టు కేసులతో సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసులను రాజీమార్గంలో సత్వరమే పరిష్కరించుకునేందుకు న్యాయవ్యవస్థ లోక్ అదాలత్ లను నిర్వహిస్తుందని యస్.ఐ. రవీందర్ వివరించారు. డిసెంబర్ 14న నిర్వహించే లోక్ అదాలత్ లను కక్షిదారులు వినియోగించుకోవాలన్నారు. ఈ లోక్ అదాలత్ లపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నామని యస్.ఐ.రవీందర్ వివరించారు.

# టిఆర్‌జిఎస్ రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా ..మెగావత్ భాస్కర్ నాయక్

**తిరుమలగిరి(సాగర్),30నవంబర్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా మెగావత్ భాస్కర్ నాయక్ ఎన్నికయ్యారు. శనివారం హాలియా ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌లో జరిగిన టిఆర్‌జిఎస్, ఎల్ హెచ్‌పిఎస్ సంఘాల సమావేశం లో టిఆర్‌జిఎస్ రాష్ట్ర వ్యవ స్థాపక అధ్యక్షులు దిరావత్ రవినాయక్ చేతులమీదుగా భాస్కం నాయక్ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనునిత్యం పోరాడుతానని అన్నారు.గిరిజన ప్రజల్లో ఉన్నత అభ్యసిస్తున్నవారి సంఖ్య రోజురోజుకూ తగ్గిపోతుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక మైన సౌకర్యాలు కల్పించి విద్య అందేవిదంగా చూడాలన్నారు.తనకు రాష్ట్ర స్థాయిలో పదవి కల్పించిన నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి: ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ భాటియా

**బీబీనగర్ నవంబర్ 30, ప్రభాతవార్త:**

చిన్నపిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వికాస్ భాటియా అన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వికాస్ భాటియా, ఇండియన్ సొసైటీ ఆఫ్ ఫెడోడోంటిక్స్, ప్రివెంటివ్ డెంటిస్ట్ పిలుపుమేరకు బాలల దినోత్సవ వారోత్సవాల భాగంగా చిన్నపిల్లల నోటి ఆరోగ్యం పై ప్రత్యేక శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అభిషేక్ అరోరా, ఎయిమ్స్ డీన్ అకాడమిక్స్ డాక్టర్ రాహుల్ నారంగ్, డాక్టర్ అనురాగ్ నేగి లు పిల్లల నోటి ఆరోగ్యం యొక్క ప్రాధాన్యతను వివరించారు. వ్యాధుల సత్వర చికిత్స ప్రభావంతమైన నిర్వహణ కోసం ముందస్తు నివారణ, దంత తనిఖీల అవసరాన్ని తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో 380 మంది విద్యార్థులు, అధ్యాపకులు నివాసితులను పరీక్షించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కొండమడుగు ఆరోగ్య కేంద్రాల్లో సందర్శించి ప్రసవ సంరక్షణ కోసం వస్తున్న 40 మంది గర్భిణీ స్త్రీలను పరీక్షించారు. ఎయిమ్స్ లో నర్సింగ్ అధికారుల కోసం క్విజ్ పోటీని నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల నోటి ఆరోగ్యానికి టార్చ్ బేరర్లుగా మారాల్సిన అవసరాన్ని తెలిపారు.



## శ్రీ లక్ష్మీ నారాయణ ఆలయంలో అన్న ప్రసాద వితరణ

**బీబీనగర్ నవంబర్ 30, ప్రభాతవార్త:**

మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి సన్నిధానంలో శనివారం సత్యనారాయణ స్వామి కథ అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని మాజీ నల్లగొండ జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం చైర్మన్ కసిరెడ్డి ఇందిరా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుణపాటి శ్రీధర్ రెడ్డి, గుణపాటి ఉమా, గుణపాటి విష్ణు రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్, వెల్లంకి హర్షవర్ధన్ రెడ్డి, ఈవో నరేందర్ రెడ్డి, ఎలమంచిలి రాజశేఖర్ శర్మ, అర్చకులు శ్రీనాద చారి, శ్రీ రామాంజనేయ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అలివేలు మంగమ్మ, కసిరెడ్డి పెద్ద నారాయణ రెడ్డి, కసిరెడ్డి జంగారెడ్డి, కసిరెడ్డి మల్లారెడ్డి, వెల్లంకి విజయ భాస్కర్ రెడ్డి, రంగనాథ్ రెడ్డి, చెరుకు కుమార్ గౌడ్, చింతల శ్రీనివాస్ రెడ్డి ఎలిజాల బాలరాజ్ గౌడ్, ఆరే నరసింహ, ఇటికాల శంకరయ్య, కొనోజు లక్ష్మీనారాయణ చారి, బూరుగుపల్లి నరసింహ చింతల సురేందర్, నాశ బోయిన ప్రసాద్, మెరుగు మల్లయ్య గౌడ్, పోసేటి మల్లయ్య గౌడ్, వట్టిపల్లి కుమార్ చెరుకు ధనంజి గౌడ్, ఎన్ ఎఫ్ సి ఉప్పల మల్లేష్ పాల భాస్కర్ గాయపాక, మడుపు రాకేష్, గురు స్వాములు స్వాములు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వికలాంగుల దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

**గుండాల నవంబర్ 30 ప్రభాతవార్త :**

డిసెంబర్ 3 న ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని మండల కేన్నద్ర లో అధికారికంగా నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న వికలాంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగుల మండల గౌరవ అధ్యక్షులు గన్న నర్సిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి వికలాంగులకి అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెన్షన్లు పెంచుతామని చెప్పిన ప్రభుత్వం నేటికీ పెంచకపోవడంతో వికలాంగులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు .వికలాంగులకు ఎలాంటి వివక్షత లేకుండా సంక్షేమ పథకాలు అందించాలని అన్నారు .వికలాంగుల పిల్లలకు అందించే సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఇమ్మడి నటరాజ్, ప్రధాన కార్యదర్శి చేవూరి నర్సింహులు, జవ్వాజి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలి

**గుండాల నవంబర్ 30 ప్రభాతవార్త :**

ఫుడ్ పాయిజన్ తో చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలల్లో తరగతులను బహిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఫుడ్ పాయిజన్ తో పాటు వివిధ కారణాలతో ఆత్మహత్యలు చేసుకుని చని పోయిన విద్యార్థుల మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎస్ ఎఫ్ఐ గుండాల మండల అధ్యక్షుడు దార సతీష్ అన్నారు. శనివారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రమండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూల్ ,కస్తూర్బా గాంధీ బాలికల, ప్రైమరీ, యుపిఎస్ పాఠశాలలను మూసి వేయించారు .గత నెల రోజుల నుండి రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో అనేక మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయి చనిపోతూ ఉంటే ప్రభుత్వం పట్టించు కోవడం లేదని, వరుస ఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు భయ బ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అవుతున్న విద్యా శాఖ మంత్రిని నియమించక పోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు దేవన బోయిన ప్రశాంత్, మేకల రమేష్, కొడపర్తి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ కు గురై చికిత్స పొందుతూ యువకుడు మృతి

**భువనగిరి రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త:**

విద్యుత్ షాక్ కు గురై చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన రాయగిరి రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులుతెలిపిన వివరాల ప్రకారం వికాస్ కుమార్ సాహు (22) గత కొన్ని రోజులుగా బతుకు తెరువు,,జీవనోపాధి నిమిత్తం భువనగిరి పట్టణ పరిధిలోని రాయగిరిలో ఒక ప్రైవేట్ షెడ్లో పనిచేసుకుంటూ జీవనం కొనసాగిస్తుండగా గురువారం మలమూత్ర విసర్జన కోసం వెళ్లగా కోతులు బెదిరించడంతో భయపడి పరిగెత్తుతూ పక్కనే ఉన్న 11 కె.వి ట్రాన్స్ఫార్మర్ కు తగలడంతో విద్యుత్ శాఖ కింద పడిపోవడంతో గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం



హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు సోదరుడు దీక్షిత్ కుమార్ ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చేసి పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించినట్లు తెలిపారు.




## రాష్ట్రంలో అస్తవ్యస్తంగా విద్యా వ్యవస్థ

**బీబీనగర్ నవంబర్ 30, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లోకదాసు పవన్ ఆరోపించారు. మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఎ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం బంద్ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా లోకదాస్ పవన్ మాట్లాడుతూ రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలలలో ఫుడ్ పాయిజన్ కేసులు వెలుగు చూస్తున్నా ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని మండిపడ్డారు.



విద్యార్థి చనిపోయిన కూడా ఇలాంటి ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని తక్షణమే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై ముఖ్యమంత్రి రివ్యూ చేసి ఈ తరహా ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నారాయణపేట మణుగూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సామగ్ర విచారణ జరిపించాలని ఘటనకు కారకులైన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్ష వేయాలని కోరారు. రాష్ట్రంలో నాసిరకం బియ్యం నిత్యవసర సరుకులు అందించకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని, పెరిగిన ధరలను అమలు చేసి నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని అన్నారు. లేనిపక్షంలో సమరశీల పోరాటాలు చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మంద కిరణ్ పాల్గొని మద్దతు ప్రకటించారు విద్యార్థి నాయకులు బండారు భగత్,చరణ్, శివ విద్యార్థులు పాల్గొన్నారు

## ముంపు గ్రామాలకు నిధులు మంజూరు చేయాలి

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి వినతి

**భువనగిరి రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త:**

బస్వాపూర్ రిజర్వాయర్లో ముంపునకు గురవుతున్న బి ఎన్ తిమ్మాపురం గ్రామానికి నిధులు మంజూరు చేయాలని మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి శనివారం శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని హైదరాబాద్ సెక్రటేరియట్ లో గ్రామస్తులతో కలిసి ముంపు బాధితుల సమస్యలను తీర్చి వెంటనే నిధులు మంజూరు చేయాలని వివరిస్తూ వినతి పత్రం అందజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీలతో చర్చించి త్వరలో నిదురు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. . ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఉడుత శారద ఆంజనేయులు, డొంకెన హరినాథ్, వలబోజు నరసింహ చారిలు రైతులు పాల్గొన్నారు.



# యువత స్వచ్ఛంద సేవాభావం అలవర్చుకోవాలి

*మిర్యాలగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త*

సమాజం మనకు ఏమిచ్చిందనే దానికంటే సమాజానికి బాధ్యత గల పౌరుడుగా తామేం చేశామని అత్మ పరిశీలన చేసుకొని యువత స్వచ్ఛంద సేవాభావాలతో సమాజ సేవ చేయాలని మిర్యాలగూడ పట్టణ 28వ వార్డు బిఆర్ఎస్ ఇంచార్జి గంగుల బిక్షంఉమామహేశ్వరియాదవ్ అన్నారు. పట్టణంలోని నందిపాడ్ రోడ్డు బైపాస్ నుండి చౌకల శివకుమార్ ఇంటి వరకు గుంతలతో ప్రమాదకరంగా ఉన్న రహదారిలో నిత్యం వాహనదారులకుపాదాచార్లకు ఇబ్బందులు కలగడంతో సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే రూ.5వేలు సొంత ఖర్చుతో డస్ట్ ఇతర మేటిరియల్‌తో గుంతలను పూడ్చారు. యువతకు స్ఫూర్తిదాయకమైన



సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొంటున్న గంగుల బిక్షంఉమామహేశ్వరిని పలువురు అభినందించారు.

## ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలి

### మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్

*మిర్యాలగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త*

మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని పెండింగ్‌లో ఉన్న సాగు నీటి ప్రాజెక్టుల పనులు వేగవంతంగా పూర్తి చేసిరైతులకు సాగు, తాగు నీరు అందుబాటులోకి తేవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అడవిదేవులపల్లి మండలంలో నిర్మిస్తున్న దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్‌పనులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతఇస్తుందని, అందులో భాగంగా దున్నపోతుల గండి లిఫ్ట్ పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. వచ్చే ఏడాదిలోగా రైతులందరికి సాగు నీరు



అందించడమే లక్ష్యంగా కాంట్రాక్టర్లు పనిచేయాలని, అదిశగా అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లగొండ ఎంపి రఘువీర్‌రెడ్డిల చొరవతో సిఎం రేవంత్‌రెడ్డి సారధ్యలో సరఫరా నిధులు సమా కుర్చుతున్నట్లుపేర్కొన్నారు.

# పలు గురుకులాలు, వసతి గృహాలు పరిశీలన

### భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### - 11 హాస్టళ్లను తనిఖీ చేసిన డిఎస్‌పి, ఎడిఏ, తహాశీల్థార్

*మిర్యాలగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త*

విద్యార్థుల సంక్షేమంపై పలు శాఖల అధికారులు దృష్టి సారించారు. ఉన్నతాధికారుల, స్థానిక ప్రజాప్రతినిధి అదేశాల మేరకుమిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు సంక్షేమ వసతి గృహాలు..గురుకులాలు, అదర్శ పాఠశాలలో శనివారం తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల నుండి సమస్యలను అడిగి తెలుసుకొని..వారితో సహపంక్తి భోజనం చేసి భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర్ అదేశాలు స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ కోరిక మేరకు మిర్యాలగూడ డిఎస్‌పి కె.రాజశేఖర్‌రాజు, మిర్యాలగూడ సహాయ సంచాలకులుఎడిఏ దేవ్‌సింగ్, మిర్యాలగూడ తహశీల్థార్ హరిబాబుల అధ్వర్యంలో పలు శాఖల సిబ్బంది మిర్యాలగూడ పట్టణం, పలు గ్రామాల్లోని గిరిజన, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతులకు చెందిన వసతి గృహలను, గురుకులాలు, కస్తూర్బా పాఠశాల, తెలంగాణ మోడల్‌స్కూల్ తదితర చోట్ల విస్తృతంగా తనిఖీలు నిర్వహించి వంట గదులను, భోజనాలను పరిశీలించి విద్యార్థుల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ సంక్షేమ సవతి గృహాలు, హాస్టళ్ల విద్యార్థులకు నాణ్యతతో కూడిన అహార పదార్థాలు అందించాలన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని 11 హాస్టళ్లను స్వయంగా తనిఖీ చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో వారు విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. అయా వసతి గృహాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని రికార్డు నమోదు చేశారు. కొన్ని చోట్ల మరుగుదొడ్లు సక్రమం లేకపోవడం, మరికొన్ని చోట్ల తాగునీటి సమస్యలు విద్యార్థులు వెల్లడించడంతో ఈ విసయాలన్నీ నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెరుగైన భోజనం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టిందని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌చార్జీలు పెంచినట్లు పేర్కొన్నారు. సంక్షేమ హాస్టళ్ల నిర్వాహకులు నాణ్యమైన కూరగాయలు వంట



సామాగ్రి వినియోగించడంతోపాటు వంట గదిని పరిశుభ్రంగా ఉంచాలని అదేశించారు. అహార పదార్థాల తయారీలో నాసిరకం కలుషిత పదార్థాలు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్టల్ విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా పిర్యాదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ పి.నాగార్జున, ఇంచార్జి ఎంపిడిఓ రమేష్, ఎస్ఐ పిల్లి లోకేష్, అర్ఐ. ఠాగూర్ రామకృష్ణ, కస్తూర్బా ప్రత్యేకాధికారిణి పార్వతి, ప్రిన్సిపల్ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# హలో బిసి ఛలో ఢిలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -మహిళా కార్యదర్శి బంటు కవిత

*మిర్యాలగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త*

ఈనెల 5,6 తేదీల్లో హలో బిసి ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిసి సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత అన్నారు. శనివారం పట్టణంలోని కెఎల్ఎన్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, బిసి నాయకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగాఅమె మాట్లాడుతూ ఈనెల 5,6 తేదీల్లో జరిగే బిసి మహా ధర్నాను విజయవంతం చేయాలని, పెద్ద ఎత్తున విద్యార్థులు, నాయకులు పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి జెఏసి నాయకులు జయరాజు, చేగొండి మురళీయాదవ్, బిసి, టిడిపి నాయకులు చవల వెంకటేశ్వర్లుయాదవ్‌తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

### -టౌన్-2 ఏఈ రవీందర్‌రెడ్డి

*మిర్యాలగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త*

రోడ్డు మరమ్మతు పనుల్లో భాగంగా ఈనెల 1న 33/11 కెవి ఎఫ్‌సిఐ సబ్ స్టేషన్ నుండి వచ్చే 11 కెవి హనుమాన్‌పేట ఫీడర్ పరిధిలో అదివారం ఉదయం 8 నుండి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మిర్యాలగూడ టౌన్-2 ఏఈ ఎన్.రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులు గమనించి సహరికరించాలన్నారు.

## పార్ట్‌టైం టీచర్ల నియామకం

*మిర్యాలగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త*

టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌జెసి బాయ్స్ మిర్యాలగూడనందు పార్ట్‌టైం టీచర్ల రిక్రూమెంట్ చేస్తున్నట్లు ప్రిన్సిపల్ శనివారం తెలిపారు. అసక్తి ఉన్న పిజిటి ఫిజికల్‌సైన్స్ అభ్యర్థులు డిసెంబర్ 1న పాత వాసవి జూనియర్ కళాశాలలో తమ విద్యార్హత పత్రాలు తీసుకొనిహాజరుకావాల్సిందిగా కోరారు. వివరాలకు సెల్: 7995010673ను సంప్రదించాలన్నారు.

## నేడు మిర్యాలగూడలో.. నల్లగొండ జిల బేస్‌బాల్ సీనియర్ బాలబాలికల జట్ల ఎంపిక

*మిర్యాలగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త*

ఈనెల 7,8,9 తేదీల్లో జగిత్యాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బేస్బాల్ ఉమెన్స్ క్రీడా పోటీలకు, ఈనెల 13,14,15 తేదీల్లోమహబూబాబాద్ జిల్లా హెడ్‌క్వార్టర్‌లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బేస్బాల్ మెన్ క్రీడా పోటీలకు నల్లగొండ జిల్లా పురుష, మహిళ జట్లను ఎంపికచేస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అమరావతి సైదులు, చిర్ర మల్లేష్‌యాదవ్‌లు తెలిపారు. శనివారం స్థానికంగా వారు మాట్లాడుతూఈనెల 1న మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీనియర్ మెన్, ఉమెన్ నల్లగొండ జిల్లా జట్ల ఎంపికను నిర్వహిస్తున్నట్లుతెలిపారు. అసక్తి గల క్రీడాకారులు ఎంపికకు ఉదయం 10గంటలోగా హాజరుకావాలన్నారు. వివరాల కొరకు సెల్: 9706352638, 9000377104నుసంప్రదించాలన్నారు.

## పౌరులహక్కుల దినోత్సవంలో..ప్రజలకు చట్టాలపై అవగాహన

### -మిర్యాలగూడ తహాశీల్ధార్ హరిబాబు

*మిర్యాలగూడ, నవంబర్ 30 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగం ప్రతిపాదించిన అదేశిక సూత్రాల మేరకు పౌరుల హక్కులను కాపాడడంలో ఎలాంటి సామాజిక వివక్షతప్రదర్శించారాదని మిర్యాలగూడ తహశీల్థార్ హరిబాబు అన్నారు. శనివారం మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో పౌరులహక్కులదినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ప్రజలకు చట్టాలపైఅవగాహన కల్పించేందుకు పౌరులహక్కుల దినోత్సవాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వివక్షతకు గురైన వారు తమకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడిఓ రమేష్, అర్ఐ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ తక్కెళ్లపల్లి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శియాదగిరి, మాజీ వార్డు సభ్యుడు రమేష్, అరోగ్య సిబ్బంది, విబికెలు, గ్రామ నాయకులు నగేష్, వెంకన్న, సంజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.



# రైతును రాజుగా చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

తుంగతుర్తి.నవంబర్ 30.

ప్రభాతవార్త రైతును రాజుగా చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయం ముందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ సంబరాల్లో భాగంగా నిర్వహించిన రైతు పండుగలో పాల్గొని మాట్లాడారు. దేశ చరిత్రలో కనీవినీ ఎరగని విధంగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. తుంగతుర్తి సొసైటీ కింద 830 మంది రైతులకు గాను రూ.5కోట్ల 30 లక్షలకు పైగా రుణమాఫీ జరిగిందని, కొత్తగా రైతులకు రూ. ఒక కోటి 80 లక్షల రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.



భారతదేశంలోని ఇతర రాష్ట్రాలు తెలంగాణ రాష్ట్రం వైపు చూసే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఒక మోడల్ గా మార్చబోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

# పోలీసు కుటుంబాలకు బాసటగా భద్రత స్కీమ్

## .భద్రత ప్రమాద భీమా చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారు.

సూర్యాపేట నవంబర్ 30 ప్రభాతవార్త:

జిల్లా పోలీస్ కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ విభాగం నందు సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి ఆకాలంగా మరణించడం జరిగినది. ఇతని కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా 8 లక్షల రూపాయల చెక్కును ఈరోజు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారు జిల్లా పోలీసు కార్యాలయం నందు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు



బాసటగా ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమం నందు అధనపు ఎస్పి నాగేశ్వరరావు, ఏవో మంజు భార్గవి, పోలీసు సమంఘం సెక్రెటరీ వెంకన్న, సెక్షన్ సూపరింటెండెంట్ విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇది ప్రజా ప్రభుత్వం ఎమ్మెల్యే మందుల సామెల్

మద్దిరాల/ నవంబర్ 30: ప్రభాత వార్త

:ఇది ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు శనివారం మండల పరిధిలోని మామిండ్ల మడవ గ్రామంలో మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి మంజూరైన 20 లక్షల రూపాయల నిధులతో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయానికి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు 1200 కోట్ల రూపాయలతో నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేశానని ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా రైతులకు సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ ప్రకటించి ఇచ్చిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిల్లమల్లుయాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు వాసంపల్లి వెంకటరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ము వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిపాల వెంకన్న యాదవ్,వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి వల్లపు రమేష్ యాదవ్, చామకూరి శ్రీనివాస్, డి ఈలింగా నాయక్, తాసిల్దారు అమీన్ సింగ్,ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శివాలయంలో లక్ష బిల్వార్చన

తుంగతుర్తి.నవంబర్ 30. ప్రభాతవార్త

కార్తీక మాసంలో మాస శివరాత్రిని పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలోని శివాలయంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గురుస్వామి డాక్టర్. ఎర్ర హరికృష్ణ ఖర్ధమా ఆలయంలో తన శిష్య బృందంతో మారేడు దళాలను సేకరించి అరుదైన లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహిం చారు 18 సంవత్సరా లుగా ప్రతి సంవత్సరం కార్తీక బహుళ చతుర్ద శి రోజున ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తు నాము ఈ కార్యక్రమంతో గ్రామంలోని ప్రజలు



సుభిక్షంగా ఉండడానికి ఆనందంగా ఉండాలని ఈ కార్యక్రమం చేసినట్లు అర్చకులు తెలిపారు

## ఉచిత వైద్య శిబిరం...

మోతె. నవంబర్ 30 ప్రభాతవార్త

మండలం లోని రాంపురం తండ గ్రామంలో బడావో బంజార ఫోజెర్ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆనంద్ ప్రేమ్ సాగర్ సింగ్, ట్రస్ట్ మేనేజర్ సొలొమోన్ భూక్యా ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సారా, గుట్కాతో ఆరోగ్యం ను పాడు చేసుకోవద్దని తెలిపారు. గ్రామంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందం డా. కళ్యాణి సాగర్, డా. విజయ్ డా. ప్రియా విజయ్ డా. క్రిస్టినా సొలొమోన్ డా .ధనరాజ్ , వస్రం నాయక్, బ్యాల, బాలరాజు, మహేందర్, మల్సూర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అయితవేదికలో ఘనంగా రైతు పండుగ వారోత్సవం

. తిరుమలగిరి నవంబర్ 30 ప్రభాతవార్త.

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లాలో జరిగిన రైతుల పండుగ కార్యక్రమమునకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోగ్రాం లైవ్ లో తొండ రైతు వేదిక నందు వీక్షించుటకు జరిగింది ఐదువేదిక వద్ద ప్రతినిధులు అధికారులు హాజరైనారు హాజరైన వారిలో పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్ ,సీఈఓ విజయ కృష్ణారెడ్డి వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు అధికారులకు ప్రజా పతినిధులకు రైతులకు వ్యవసాయ శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు

## రబీ పంటకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా రైతులకు నీళ్లు ఇస్తారా లేదా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించాలి

తుంగతుర్తి. నవంబర్ 30. ప్రభాతవార్త

తుంగతుర్తి నియోజకవర్గ రైతులకు రబీ పంటకు ఎస్సారెస్పీ కాలువ ద్వారా నీళ్లు ఇస్తారా లేదా అనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ



కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే రైతు భరోసారైతులకు ఎగ్గొట్టేందుకు ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వం కనీసం రబీ పంట కైనా రైతులకు నీళ్లు ఇస్తారా లేరా అనే నిరాశవాదంతో రైతులు కళ్ళల్లో వత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారని అన్నారు ప్రభుత్వం మీద అనుమానంతో ఇప్పటికే రైతులు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి పెట్టుబడి కోసం అప్పులు చేస్తున్నారని అన్నారు గతంలో బ్యాంకులో తెచ్చుకున్న పంట రుణాలు మాఫీ కాక రైతులు చాలా నష్టపోతున్నారని ఆవేదన చెందారు. రబీలో విద్యుత్ 24 గంటలు ఇచ్చి పంటలు ఎండిపోకుండా రైతులను ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండ గాని రాములు గౌడ్. తునికి సాయిలు గౌడ్. ఉప్పుల నాగమల్లు. గోపగాని శ్రీనివాస్. గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు

సూర్యాపేట వార్త

## వడ్డెర సంఘం మండల అధ్యక్షులుగా ఓర్సు వీరస్వామి

నాగారం నవంబర్ 30 ప్రభాతవార్త



నాగారం మండల వడ్డెర సంఘం మండల అధ్యక్షులుగా ఓర్సు వీరస్వామిని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నూతన అధ్యక్షుని కి నియామక పత్రం అందజేసి శాలువతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంఘం నిరంతరం వడ్డెరల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. వడ్డెరలు ఐక్యమత్యంతో ఉండి ప్రభుత్వం ప్రవేశపెట్టి పథకాలను పొందేందుకు పోరాడాలని అన్నారు. రాజకీయ రిజర్వేషన్లలో వడ్డెరలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా కమిటీ సభ్యులు గొలుసుల మహేష్ కొడిదల మహేష్ తిరుమలగిరి మండల అధ్యక్షులు కోడిదల రాజు వడ్డెర సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు నవీన్ సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ శివరాత్రి గోపి మండల నాయకులు మల్లయ్య చిన్న గురువయ్య చంద్రయ్య వెంకన్న భాస్కర్ మహేష్ పవన్ గణేష్ ఈద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ

తిరుమలగిరి నవంబర్ 30 ప్రభాతవార్త



లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాత లయన్ రేవూరి రమణారెడ్డి డిస్టిక్ జిఎస్టి కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం రోడ్డులో వలస జాతుల వారు గుడిసెలు వేసుకొని వివిధ చేతివృత్తులు చేసుకుని జీవనం సాగిస్తున్నారు చలికాలం తీవ్రత చలి ఎక్కువగా ఉన్నందున వారికి చెద్దర్లు అవసరమని గ్రహించి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఒక 20 కుటుంబాలకు చెద్దర్లు( బ్లాంకెట్స్) పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేశ్ కార్యదర్శి గణేష్ ట్రెజరర్ రమేష్ లయన్ సభ్యులు జలగం రామచంద్రన్ గౌడ్ పద్మా రెడ్డి కృష్ణమాచారి అయిత శ్రీనివాస్ లక్ష్మణ్ గిరి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో రైతు పండుగ వారోత్సవాలు

తిరుమలగిరి నవంబర్ 30 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలంలోని పిఎసిఎస్ కార్యాలయంలో శనివారం నాడు రైతు పండగ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు అర్హులైన వారికి రెండు లక్షల రుణమాఫీ ఈ ప్రభుత్వం చేసిందని పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ అన్నారు. వడ్లకు మద్దతు పాటు సన్నాలకు బోనస్ 500 రూపాయలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అని ఆయన తెలిపారు రైతులకు పంటలకు ఎరువులను రైతు సంఘాల ద్వారా సరఫరా చేసే ప్రభుత్వం కాంగ్రెస్దని ఆయన చెప్పారు. పంట నష్టపోయిన రైతులకు నేరుగా వారి ఖాతాలో 30 రోజులలో జమ చేయబడుతుందని ఆయన అన్నారు ఇలాంటి ప్రభుత్వానికి అండగా ఉండాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అశోక్ రెడ్డి కృష్ణ నాయక్ రైతులు పాల్గొన్నారు



# ఉపాధి కార్మికులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరి విడనాడాలి

తుర్కపల్లి, నవంబర్ 30 (ప్రభాతవార్త

ఉపాధి కార్మికులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న మొండి వైఖరిని విడనాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంజి వీరస్వామి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో కబ్జాలకు గురి అవుతున్న ప్రభుత్వ భూములను కాపాడి పేద ప్రజలకు భూములను అందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. అనంతరం మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షునిగా చిన్నూరి కైలాష్



ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిల్వేరు దుర్గయ్య ,సీనియర్ నాయకులు గుంటిపల్లి సత్తయ్య, బొట్టు భూమయ్య, పాండల బిక్షపతి ,గడ్డమీది రాములు, గుంజుక మైపాల్, బత్తుల కుమార్, నాగారం కిష్టయ్య ,నీలం జహంగీర్, బానోతు యాదమ్మ పాల్గొన్నారు

# తప్పులు లేకుండా డాటా ఎంట్రీ నమోదు చేయాలి

ఆలేరు నవంబర్ 30 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన బీసీ కుల గణన తప్పులు లేకుండా క్యాంప్యూటర్ లో నమోదు చేయాలని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం ఆలేరు ప్రజా పరిషత్ కార్యాలయంలో సామాజిక కుల గణన డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడుతూ. గ్రామాల్లో సేకరించిన సమాచారాన్ని పక్కాగా ఆన్ లైన్ చేయాలన్నారు.ఎలాంటి తప్పులు లేకుండా,ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా



పరిశీలించి ఆన్ లైన్ నమోదు చేయాలని అన్నారు .డేటా ఎంట్రీ అనేది సరిగ్గా చేస్తేనే ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సత్య ఆంజనేయ ప్రసాద్, మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్ పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్,మండల కంద్రాజ్ వెంకటేశ్వర్లు, కుళ్ల నర్సింహులు, పిక్క శ్రీనివాస్, కర్రే అజయ్,రమేష్, ముద్దికొండ శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

ఆలేరు, నవంబర్ 30 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ రైతులకు పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో రైతు పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు.ఈ రైతు పండుగ వేడుకల్లో కొలనుపాక చౌరస్తా నుండి ట్రాక్టర్ లో రైతుల కలిసి కలెక్టర్ హనుమంతరావు పక్కన కూర్చుపెట్టుకొని స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ రైతు వేదిక వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా రైతు వేదిక లో రైతులతో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి చర్చిస్తూ రైతుల అభిప్రాయలు సేకరించారు.అనంతరం మహబూబ్ నగర్ లో జరిగిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న రైతు పండుగ బహిరంగ సభలో పాల్గొని రేవంత్ రెడ్డి మాట్లాడిన అంశాలను వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతులకు పెద్దపీట వేశారని,రైతులకు రుణమాఫీ చేసి చెప్పిన మాట నిలబెట్టుకున్నారన్నారు. రాష్ట్రంలో ఈ ఖరీఫ్ లో 66.77 లక్షల ఎకరాల్లో 153 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి అయిందన్నారు. 2 లక్షల రుణమాఫీ 18వేల కోట్లు తో 24 లక్ష మంది రైతులకు రుణమాఫీ జరిగిందన్నారు. 7625 కోట్లతో రైతు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. 10444కోట్లతో ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగింది. 1433 కోట్ల రైతు బీమా అందించినట్లు తెలిపారు . 10547 కోట్లతో ధాన్యం కొనుగోళ్ల జరిగింది. యాదాద్రి లో 293.68కోట్లు రూపాయల రుణమాఫీ జరిగింది. ఆలేరు నియోజకవర్గంలో 201.93 కోట్ల రుణమాఫీ చేశారన్నారు. 11,690 మంది రైతులకు 111.65 కోట్లతో సిఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ చేయబోతున్నారన్నారు. 500బోనస్ తో ఎకరానికి 10 నుండి 12 వేల రుపాయాల లాభం చేకూరిందన్నారు. సన్నల బోనస్ 365 మందికి 86లక్షలు చెల్లించటం జరిగిందన్నారు. కావున గత ప్రభుత్వం చెప్పుడు మాటలతో కాలం గడిపిందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో ప్రతి చెరువు నింపేందుకు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి పద్మజ, మాజీ ఎంపీపీ లు చీర శ్రీశైలం, గందమాల అశోక్ , మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఏ ఎం సి డైరెక్టర్ మోతె మైసయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

తుర్కపల్లి ,నవంబర్ 30 ప్రభాతవార్త




ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ధరావత్ జగన్ నాయక్ ధరావత్ జగన్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎస్ఎఫ్ఐ ,ఏఐఎస్ఎఫ్ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తుర్కపల్లి మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలో బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల మరణాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని అన్నారు. సంఘటనపై ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వెంకటేష్, రామ్ చరణ్, అన్వేష్, శివకుమార్, రాజేష్, మణికంఠ ,సిద్దు, అఖిల్, నరేష్, తదితరులు పాల్గొన్నారు

# మోసపూరిత వాగ్దానాలకు యేడాది కాలం పూర్తి

రాజాపేట, నవంబర్ 30 ప్రభాతవార్త

మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అతి విలువైన సంవత్సరకాలం వృధా చేసిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ శనివారం అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన హామీలు అమలు చేయడంలో విఫలమైనందున రాజపేట మండలంలోని అన్ని గ్రామాలలో డిసెంబర్ 3వ, తేదీన ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందుకోసం సన్నాహక సమావేశం రాజపేటలోని అతిథి గృహములో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూర్ అశోక్ గౌడ్ మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు ప్రధాన కార్యదర్శి గుజ్జుల రామచందర్, మాజీ ఉప సర్పంచులు బూరుగు శేఖర్ రెడ్డి, బింగి శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, మెండు భగవాన్ రెడ్డి, మేకల రమేష్, ఎర్ర గోకుల వినోద్, శివరాములు, సాధన బోయిన శంకర్, శ్రీశైలం, రంగ నరేష్, మాయకోటి రాజు, కాకల నవీన్, వట్టెం శ్రీకాంత్, వెంకటేష్, రవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# రైతుల పండగ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

మాడుగులపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:



మహబూబ్‌నగర్‌లో శనివారం జరిగిన రైతు పండుగలో భాగంగా తెలంగాణ ముఖ్య మంత్రి ఏను ముల రేవంత్ రెడ్డి మాట్లాడే ప్రస ంగాన్ని మండలంలోని చిరుమర్తి రైతు వేదికలో వివిధ గ్రామాల రైతులు ప్రత్యక్ష ప్రసారం, ము ఖాముఖి కార్యక్రమాన్ని వీక్షించినట్లు ఏఈఓ ఏఈఓ పార్వతి తెలిపారు.

# చోల్లేరు దేవతల చెరువులకు ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిగుట్ట మండలం చోల్లేరు గ్రామంలోని దేవతల చెరువులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. చోల్లేరు,మర్రిగూడెం,మహబూబ్ పేట గ్రామ రైతులు,ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసి జల కళ సంతరించుకున్న ఆనందంతో గోదారమ్మకు పూజలు చేశారు.ఈ సందర్భంగా మూడు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు పండుగ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లిన రైతులు

తుర్కపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త



మహబూబ్నగర్ జిల్లాలోని అమిస్తాపూర్ లో జరుగుతున్న ప్రజా పాలన, ప్రజా విజయోత్సవ రైతు పండుగ కార్యక్రమానికి తుర్కపల్లి మండల రైతులు, వ్యవ సాయ శాఖ అధికారులు శనివారం బయలుదేరి వెళ్లారు. బయలుదేరి వెళ్లిన వారిలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారిని ఉమాశ్రీ, ఏఈవోలు ఉమారాణి, దివ్య, పృధ్వి, వెలుగు సిసి పరశురాం, రైతులు ఉన్నారు

# ఓపెన్ స్కూల్ 10వ తరగతిలో ప్రవేశానికి మరొక్కసారి అవకాశం

తుర్కపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త

ఓపెన్ స్కూల్ 10వ తరగతిలో గతంలో ప్రవేశం తీసుకోక అవకాశం చేజార్చుకున్న వారికి మరొక్కసారి అవకాశాన్ని ఇస్తూ డిసెంబర్ 11వ తేదీ వరకు అపరాధ రుసుముతో ప్రవేశం పొందవచ్చునని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్, సెంటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ బిక్షమయ్య తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు సమాచారం కోసం 9985 795778 ఫోన్ నెంబర్ కు సంప్రదించాలని కోరారు

# శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

ఆలేరు, నవంబర్ 30 ప్రభాతవార్త



ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి వారి ఆలయ నిర్మాణం కోసం తేజావత్ మీనా శ్రీకాంత్ నాయక్ దంపతులు 1,18,000 విరాళాన్ని అందజేశారు. ఇట్టి విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప నిర్మాణం కమిటీ అధ్యక్షులు మొరిగాడి వెంకటేష్,పాశికంటి శ్రీనివాస్,కళ్యాణ్,సిద్దులు శ్రీ అయ్యప్ప మాల ధారణ స్వాములు, తదితరులు పాల్గొన్నారు

హుజూర్ నగర్ వార్త

# విద్యార్థుల మృతికి నిరసనగా పాఠశాలలు బంద్

<u>*నేరేడుచర్ల, నవంబర్ 30 ప్రభాతవార్త*</u>

ప్రభుత్వ విద్యాసంస్థలలో ఫుడ్ పాయిజన్ అయ్యి మృతి చెందుతున్న విద్యార్థుల మరణాలనూ నిరసిస్తూ శనివారం నేరేడుచర్ల పట్టణంలోని విద్యాసంస్థలను పీడీఎస్ యు, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బంధ్ చేయించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇటీవల కాలంలో చాలా మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయ్యి మరణిస్తున్నారని, దీనికి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మరో సారి ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే భోజనాలను నిరంతరం తనిఖీ చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా




అధ్యక్షుడు చిలకరాజు వెంకట్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యుడు కొమ్రరాజు వెంకట్, పీడీఎస్ యు జిల్లా నాయకులు రెడ్డిపల్లి వినయ్, నాయకులు భార్గవ్, జ్యోతిబాబు, రాంప్రసాద్, సైదా, చెన్నకేశవులు, నిఖిల్, జయంత్, రాహుల్, సాయి, కృష్ణ, భరత్, వివేక్, శివ, నాగరాజు ు పాల్గొన్నారు

# సహకారంలో సబ్సిడీ పథకాలను సద్వినియం చేసుకోవాలి

<u>*గరిడేపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త*</u>

:సహకార సంఘాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలను చేసుకోవాలని అసిస్టెంట్ రిజిస్టర్ పిఏసి చైర్మన్ జే కమల కోరారు. మండల కేంద్రంలో సర్వారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం రైతు పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. రైతు అభివృద్ధి ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేస్తాయని తెలిపారు. రైతులు పూర్తి రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్. రైతు భరోసా, రైతు బీమాను సద్వి ని చేసుకోవాలన్నారు. జీఎస్టీ లేని వ్యవసాయం పంట నష్టపోతే అర్హులైన రైతులకు 30 రోజుల్లో ఖాతాకు భీమా సొమ్ము బదిలీ చేస్తామన్నారు. ఖరీఫ్ నుంచి సన్న వడ్లు పండించిన రైతులకు క్వింటాకు 500 బోనస్, సంఘంలో అర్హులైన రైతులకు సకాలంలో 2 లక్షల రైతు రుణమాఫీ, రైతు భరోసా ద్వారా అర్హులైన రైతులకు 15 వేల రూపాయలు



చెల్లింపు, కౌలు రైతులకు 12000 చెల్లింపు,. రైతులకు పంటసాగు కొరకు సంఘాలతో ఎరువులు, విత్తనాలు పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ కార్యదర్శి తవిడబోయిన గోపి,పలువురు రైతులు పాల్గొన్నారు.

## మఠంపల్లి గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ దుర్వినియోగం చేసిన వ్యక్తుల రిమాండ్.

<u>*మఠంపల్లి నవంబర్ 30 ప్రభాతవార్త:*</u>

మఠంపల్లి గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ దుర్వినియోగపరచిన వ్యక్తులను శనివారం రిమాండ్ కు తరలించి రెండు లక్షల విలువ చేసే వాటర్ ట్యాంకర్ ను స్వాధీనం చేసుకున్న పోలీసులుదీనికి సంబంధించి మఠంపల్లి ఎస్సై రామాంజనేయులు తెలిపిన వివరాలు ప్రకారం 2019 వ సంవత్సరంలో స్థానిక సాగర్ సిమెంట్ పరిశ్రమ వారు గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం మఠంపల్లి గ్రామపంచాయతీకి వాటర్ ట్యాంకర్ ను డొనేట్ చేశారు ఆ వాటర్ ట్యాంకర్ ను అప్పటి గ్రామ సర్పంచ్ మన్యం శ్రీనివాస్ రెడ్డి, ఒకటవ వార్డు మెంబర్ భర్త గోలమారి ఆరోగ్య రెడ్డి, పంచాయతీ కార్యదర్శి దేవారం శ్రీకాంత్ రెడ్డి ముగ్గురు కలిసి వారి స్వలాభం



కోసం గ్రామపంచాయతీ సభ్యులను మోసం చేసి మై హోమ్ సిమెంట్ ఫ్యాక్టరీలో లీజు కుదుర్చుకొని వచ్చిన డబ్బులను ముగ్గురు పంచుకొని గ్రామపంచాయతీ ఆస్తిని దుర్వినియోగపరిచిన నారని ఇన్చార్జి పంచాయతీ సెక్రెటరీ మాదుగుల మట్టపల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు

# ప్రతి పోలీస్ శారీరక వ్యాయామం చేయాలి

<u>*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 30 ప్రభాతవార్త*</u>

ప్రతి పోలీస్ శారీరక వ్యాయామం చేయడం ద్వారా ధృఢంగా శరీరాన్ని మార్చుకోవాలని సిఐ జి.చరమందరాజు అన్నారు. శనివారం ఉదయం పోలీస్ సిబ్బందికి పరేడ్ కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ ప్రతి పోలీస్ మానసిక శారీరక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందడానికి అలాగే క్రమశిక్షణ అలవర్చుకోవడానికి పరేడ్ కా ర్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి శనివారం జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు నిర్వహించే పరేడ్‌లో పాల్గొని ప్రతి ఒక ్కరు విధిగా పాల్గొ ్న డంతోపాటు తమ ఉద్యోగ బాధ్యతలు స క్రమంగా నిర్వర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు జి.ముత్తయ ్య, లక్ష్మినర్సయ ్య, రవీందర్, నరేష్, రామాంజ నేయులు, ఏఎస్ఐ బలరాంరెడ్డి, ఏఆర్ ఎస్ఐ రమేష్, సిబ్బంది నాగేశ్వరరావు, వెంకన్న, వెంకటేశ్వర్లు, శంభయ ్య, కాశయ్య, నాగరాజు, హోం గార్డులు గ్బ్రునాయ క్, చలపతిరెడ్డి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీవెంకటేశ్వరునికి కార్తీక అర్చనలు, దీపారాధనలు

<u>*మేళ్లచెరువు నవంబర్ 30 ప్రభాతవార్త*</u>



స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియా నగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో కార్తీక శనివారం సందర్భంగా కార్తీక దామోదరునికి సహస్రనామ అర్చనలు, దీప ప్రార్ధనలు, కార్తీకపు ారాయణములు, ఆకాశ దీపోత ్సవములు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాథుని రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచారు ్యలు, చెట్లూరి వాసుదే వాచార్యులు, జోష్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దిర్శించర్లపాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం నేరేడుచర్ల

<u>*నవంబర్30ప్రభాతవార్త*</u>



నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉ అత్యంత ఉత్సాహంగా ఉల్లాసంగా ఘనంగా జరుపుకున్నారు, విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా అధికారులుగా ఉపాధ్యాయులుగా పోషించిన పాత్రలు ఆకట్టుకున్నాయి, జిల్లా కలెక్టర్ గా డీ ప్రణవి జిల్లా విద్యాశాఖ అధికారి లక్ష్మీ తేజశ్రీ ప్రధానోపాధ్యాయులుగా శ్రీవల్లి ఉపాధ్యాయులుగా విద్యార్థులు వివిధ పాత్రలు పోషించారు, ఉత్తమంగా బాధ్యతలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుట్లూరి సత్యనారాయణ రెడ్డిఉపాధ్యాయులు జి శ్రీదేవి వల్లూరి శ్రీనివాసరావు జూకూరి శ్రీనివాస్ చల్లా ప్రభాకర్ రెడ్డి ఎన్ విజయకుమార్ బి శ్రీనివాస్ నూర్జహాన్ సైదాబీ నెల్సన్ ఇందిరా కృష్ణ తదితరులుపాల్గొన్నారు

## ధరణి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులుగా అవినాష్

<u>*గరిడేపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త*</u>



: ధరణి ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా కొండ అవినాష్‌ను ఎన్నుకున్నారు.శని వారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ధరణి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఎన్నికకు సహకరించిన జి ల్లా కోఆర్డినేటర్ గుత్తా శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం



<u>*మఠంపల్లి. నవంబర్ 30 ప్రభాతవార్త:*</u>

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శనివారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీ నరసింహామూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# నాణ్యతా ప్రమాణాలతో డ్రైనేజి నిర్మాణం చేపట్టాలి

చౌటుప్పల్, నవంబర్ 30 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలో సర్వీసు రోడ్డులో నిర్మిస్తున్న డ్రైనేజి నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలు లేకుండా ఇష్టానుసారంగా అసంపూర్తిగా నిర్మాణం చేపడుతున్నారని ఆరోపిస్తూ బిజెపి మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కాలువ నిర్మాణ పనులను సందర్శించి నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సర్వీసు రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజి కాలువలు ఉండటంతో ఉన్న సర్వీసు రోడ్డు ఇరుకుగా మారిందన్నారు. పై ఓవర్ నిర్మాణ సమయంలో పట్టణంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశం ఉందని, తక్షణం నాణ్యతా ప్రమాణాలను పాటించి డ్రైనేజి కాలువను నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో



దూడల భిక్షం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, శ్రీనివాస్‌రెడ్డి, దాసోజు భిక్షమాచారి, మల్లేశం, వెంకటేశం, ఉబ్బు బుచ్చయ్య, కొండూరు దుర్గయ్య, శవప్రసాద్, గోశిక నరహరి తదితరులున్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్, నవంబర్ 30 ప్రభాతవార్త

చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ సన్నాహక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్టు జడ్జీ మహతి వైష్ణవి మాట్లాడుతూ డిసెంబర్ 14న కోర్టు ఆవరణలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేసుల సత్వర పరిష్కారం కోసం లోక్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎక్కువ సంఖ్యలో కేసుల పరిష్కారం కోసం పోలీసు శాఖ, న్యాయవాదులు సమన్వయంగా కృషి చేయలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఊడుగు



శ్రీనివాస్‌గౌడ్, సహాయ కార్యదర్శి జల్లా రమేష్, కల్చరల్ సెక్రటరీ నర్సింహ, జగతి శేఖర్, పూర్వ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్, న్యాయవాదులు తడక మోహన్, బాల్యం వెంకటాచలపతి, గంగదేవి రవీందర్, పరమేష్, చామట్ల జంగయ్య, ఎండి.ఖయ్యూం పాషా, శ్రీశైలం, సత్యనారాయణ, రాఘవేంద్ర, సూపరిండెంట్ నరేష్, పోలీసు అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## దివీస్‌లో మెగా రక్తదాన శిబిరం

చౌటుప్పల్, నవంబర్ 30 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని దివీస్ ల్యాబోరేటరీస్ పరిశ్రమలో దివీస్ మేనేజర్ సత్యచంద్ర దివి వర్ధంతిని పురస్కరించుకుని అరోహి ఆస్పత్రి, గాంధీ ఆస్పత్రి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో దివీస్ ఉద్యోగులు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రసిడెంట్ ఎస్.రామకృష్ణ, జి.హేమత్‌కుమార్, పెండ్యాల శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, జి.బాలకిషోర్‌లు ప్రారంభించగా సుమారు 360 మంది ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ



కార్యక్రమంలో డా॥అతిధి కిషోర్, డా॥నితీష్, డా॥దశరథ, దివీస్ అధికారులు సీనియర్ మేనేజర్లు చిలుకూరి వీరయ్య, కర్రి శివప్రసాద్, లైజన్ ఆఫీసర్ బి.కిషోర్‌కుమార్ చౌదరి, ఉద్యోగులు తదితరులున్నారు.

## సిఎం ప్రసంగాన్ని వీక్షించిన రైతులు..

చౌటుప్పల్, నవంబర్ 30 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతుల పండుగ కార్యక్రమంలో అమీస్తాపూర్ గ్రామంలో నిర్వహించిన వేడుకల నుంచి సిఎం రేవంత్‌రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడగా మండలంలోని కుంట్లగూడెం రైతు క్లస్టర్ కారా్యలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు, వ్యవసాయ శాఖ అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా రైతుల రుణమాఫీ, సన్నవడ్లకు రూ.500 బోనస్, ఉచిత విద్యుత్, ఇతర సంక్షేమ పథకాలపై సిఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, ఎఇఒలు, మండల రైతులు తదితరు పాల్గొన్నారు.

## చింతలగూడెంలో దివీస్ ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్, నవంబర్ 30 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం చింతలగూడెం, దామెర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో శనివారం ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా॥జయంత్ ఉచితంగా వైద్య పరీక్షలను నిర్వహించి దివీస్ సమకూర్చిన మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.శోభారాణి, సునిత, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, దివీస్ అధికారులు ఎస్.గోపికృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.




## జిల్లా కలెక్టర్ ను కలిసిన తిరుమలగిరి మున్సిపల్ చైర్పర్సన్.

తిరుమలగిరి నవంబర్ 30 ప్రభాతవార్త



సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ను ను శనివారం నాడు జిల్లా కేంద్రం కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిసిన తిరుమలగిరి మున్సిపల్ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు తిరుమలగిరి మునిసిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేయించుటకు గాను నిధుల గురించి కలెక్టర్ ను కలిసి ఆ పనులపై ఆమోదం పొందుట కొరకు సమావేశం కావడం జరిగినది. ఆమె తెలిపారు

## కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల స్పెషల్ ఆఫీసర్ సులోచన

మాడుగులపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:



మండలంలోని కుక్కడం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శనివారం మండల స్పెషల్ ఆఫీసర్ సులోచన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొన్ని నెలలుగా వివిధ ప్రభుత్వ హాస్టళ్లలో జరుగుతున్న ఫుడ్ పాయిజన్, ఆహార పదార్థాల నాణ్యత లోపాలు వంటి విషయాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ హాస్టళ్ళ, అక్కడి వంట గదులు, శుచి శుభ్రత, విద్యార్థుల హాజరు, వారికందుతున్న మెడికల్ సౌకర్యాలు, వంటి అంశాలపై ఆరాతీసి ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం, స్నాక్స్ అందించాలన్నారు. ఆహార పదార్థాల నాణ్యత విషయంలో ఎలాంటి తేడా జరిగిన సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలుంటాయని స్పెషల్ ఆఫీసర్ సులోచన తెలిపారు. ఈ కార్యక్రమం మాడుగులపల్లి ఎంపిడివో తిరుమల స్వామి,పాఠశాల ప్రిన్సిపాల్ వసంత కుమారి, సునీత, విద్యార్థులు తదితరులున్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తులకు అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 30 ప్రభాతవార్త



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహగౌడ్-మంజుల, శైలేందర్‌చారి, హేమరాణి, పార్శి ప్రవీణ్-నిఖితల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంకెట్టి భాస్కర్‌గుప్తా గురుస్వామి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, తూర్పాటి శంకర్, సుర్వి నర్సింహగౌడ్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, బొడిగె బాలకృష్ణ, చింతల సాయిలు, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాధం, చింతల సుధాకర్‌రెడ్డి, పెద్దగోని రమేష్‌గౌడ్, గుత్తికొండ సుదీర్, బొడ్డు శ్రీను, కడారి నర్సింహ, కుంటల శశికాంత్, గోశిక రాజేందర్, బోరెం రాజశేఖర్‌రెడ్డి, బొడ్డు రాజేందర్‌రెడ్డి, మాదని సంపత్, శ్రీను, నరసింహ, అనిల్‌కుమార్, తూర్పాటి వెంకటేశం, బోరెం దయాకర్‌రెడ్డి, పందుల రాజేష్‌గౌడ్, స్వామి, కొండూరు సత్తయ్య, ఎరుకలి శ్రీకాంత్ తదితరులున్నారు.

## వర్గీకరణ వ్యతిరేక వాదులకు తగిన బుద్ధి చెప్తాం

చౌటుప్పల్, నవంబర్ 30 ప్రభాతవార్త



ఉమ్మడిగా ఉన్న ఎస్సీ వర్గీకరణ ఫలాలు 59 కులాలకు అందాలనే డిమాండ్‌తో గత 30 ఏళ్ల నుంచి పోరాటం చేసి సాధించిన ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న వారికి తగిన బుద్ధి చెప్తామని దళిత సంఘాల నాయకులు బోయ రామచంద్రం హెచ్చరించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణకు మద్దతు తెలుపుతుంటే కేవలం ఏళ్ల తరబడి వర్గీకరణ ఫలాలను పొందిన వారు నేడు వ్యతిరేకించడం సరి కాదన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి, ఊదరి వెంకటేష్ మహాజన్, బోయ దేవేందర్, అల్మాసిపేట కృష్ణ, బక్క శ్రీనాథ్, కొరగోని లింగస్వామి, చింతల సాయిలు, బక్క శంకర్, ఊదరి శ్యామ్, బోయ రాము, దొనకొండ కృష్ణ, ఆరుట్ల లింగస్వామి, గ్యార సుధాకర్, బొడ్డు గణేష్, ఊదరి నర్సింహ తదితరులున్నారు

## ప్రెస్ క్లబ్‌కు స్థలం కేటాయించాలని ఆర్డీఓకు వినతి

చౌటుప్పల్, నవంబర్ 30 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరుతూ మండల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు శనివారం ఆర్డిఓ శేఖర్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు సామిడి రాఘవరెడ్డి, లింగస్వామి, హన్మంతరెడ్డి, నర్సింహ, సందీప్‌కుమార్, శ్రీనివాస్, మల్లేశం తదితరులున్నారు.



# శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఘనంగా మహా లింగార్చన.

*రాజపేట, నవంబర్ 30 ప్రభాతవార్త*

రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో కార్తీకమాసం చివరి రోజు శుక్రవారం సుమారు 6 గంటల పాటు మహాలింగార్చన ప్రత్యేక విశేష పూజా కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ ట్రస్టు శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ట్రస్ట్ సభ్యులు అభివృద్ధి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఈ కార్యక్రమాన్ని అత్యద్భుతంగా నిర్వహించారు. నంగునూరి రాజు రితిక దంపతులు, సోమయ్య, నమిల కేదారి, గౌటే లక్ష్మణ్, నాల్ల శేఖర్, బెజగం చంద్రశేఖర్, మార్త జగదీశ్వర్, బెజగం శ్రీనివాసులు, రంగ నరసింహులు, పెద్ది సంతోష్ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక కృషిచేసి విజయవంతం చేసిన నంగునూరు రాజు రితిక దంపతులకు పాల్గొన్న సభ్యులు అభినందిస్తూ కృతజ్ఞతలు చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం గ్రామాభివృద్ధి ప్రజల సంక్షేమం కోసమేనని నంగునూరు రాజు తెలిపారు. మున్ముందు జరిగే కార్యక్రమాలకు తమ వంతు బాధ్యతలు



దాతృత్వాన్ని ప్రకటించనున్నట్లు పాల్గొన్న సభ్యులు చెప్పారు. స్వయంగా పూజలో పాల్గొనడం స్వామి వారికి అభిషేకం చేయడం పట్ల తమకు ఎంతో ఆనందాన్ని కలిగిందని తమ జన్మ ధన్యమైందని సాక్షాత్తు కైలాసమే ఆలయంలో కనిపించిందని పూజా కార్యక్రమాలు చూసి పాల్గొన్న భక్తులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. పూజా కార్యక్రమాలు నిర్వహించిన చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పంతులకు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతూ ఆశీర్వాదం పొందారు.

## అకాల వర్షాలతో రైతులు జాగ్రత్తలు పాటించాలి

*హుజూర్ నగర్ రూరల్,నవంబరు30, ప్రభాతవార్త:*

మండల వ్యాప్తంగా అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు తమ పంటను తడవకుండా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వేపలసింగారం పిఏసిఎస్ చైర్మన్ రాధాకృష్ణ , సీఈవో లింగయ్య లు కోరారు. శనివారం వారు మాట్లాడుతూ నైరుతి బంగాళఖాతంలో ఫెయింజల్ తుపాన్ ప్రభావంతో రెండు మూడు రోజుల వరకు వర్షాలు పడే అవకాశ ఉన్నందువలన వరి కోతల ను నిలిపివేయాలని కోరారు . వరి కోసి కల్లాల్లో ఆరబెట్టిన పంటను వర్షం లో తడవకుండా పట్టాలు కప్పుకోవాలని మరో మూడు రోజులు వరి కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకురావద్దని సూచించారు . వర్షాలు కురుస్తున్నప్పుడు మెరుపులు , పిడుగులు పడే అవకాశం ఉన్నందున వర్షంలో బయటకు వెళ్లవద్దని, చెట్ల కింద, కరెంటు వైర్లు దగ్గర, స్తంభాల దగ్గర ఉండవద్దని కోరారు.

## శ్రీశైలం వడ్డెర సత్రం కమిటీ సభ్యులుగా బొంతు సుధాకర్.

*రాజాపేట, నవంబర్ 30 ప్రభాతవార్త*



రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన బొంతు సుధాకర్ శ్రీశైలం శ్రీ మల్లికార్జున పుణ్యక్షేత్రంలో గల అఖిలభారత వడ్డెర రాజుల వడ్డెర సత్రం నూతన కమిటీ సభ్యులుగా శనివారం నియమితులయ్యారు. తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల నుండి పదిమంది సభ్యుల చొప్పున నియామకం జరుగగా బొంతు సుధాకర్ రెండోసారి నియమించబడ్డారు. తనపై ఉన్న నమ్మకంతో నియామకం చేపట్టిన సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు జెరిపేటి రాములు కు, సత్రం చైర్మన్ అధ్యక్షులు జెరిపేటి సత్యనారాయణ రాజు లకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. తన పదవికి న్యాయం చేస్తానని ఆయన చెప్పారు

## ఎంపీ నిధుల నుండి ఎల్ఈడి లైట్లు పంపిణీ

*రాజాపేట నవంబర్ 30 ప్రభాతవార్త*

రాజాపేట మండలం నరసాపురం, పారుపల్లి, సోమవారం, పుట్టగూడెం తండా గ్రామ పంచాయతీ కి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి నిధులతో 30 విద్యుత్ లైట్ల చొప్పున మంజూరి చేసి శనివారం పంపిణీ చేశారు. సహకరించిన తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసి ఎస్టీ సెల్ అధ్యక్షుడు రాంజీ నాయక్ చౌహాన్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, గ్రామ పెద్ద మనిషి లచ్చా నాయక్, ఎన్ ఎస్. యు. ఐ జిల్లా కార్యదర్శి రవీందర్ చౌహాన్. మంగ్త నాయక్ హరి నాయక్ శ్రీను నాయక్ వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన సదస్సు

*గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త*

పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం రెవెన్యూ, పోలీస్‌శాఖల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు, ఇందులో భాగంగా గూడూరు పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసిల్దార్ స్వేత, ఎస్ఐ గిరిధర్‌రెడ్డి పౌర హక్కుల గురించి అవగాహన కలిగించారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను చట్ట పరిధికి లోబడి వినియోగించుకోవాలని సూచించారు.

## దుప్పట్లు పంపిణీ చేసిన స్వచ్ఛంద సంస్థ

*కేసముద్రం, నవంబర్ 30, ప్రభాతవార్త*



తమ కుమారుడి జన్మదినం సందర్భంగా కేసముద్రంకు చెందిన పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బనిశెట్టి వెంకటేష్, విజయల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని చైతన్యనగర్ కాలనీలో వృద్దులు, యాచకులకు దుప్పట్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజులు, పెళ్లిరోజుల పేరుతో వృధా ఖర్చులు చేసే బదులు సామాజిక సేవా కార్యక్రమాలకు ఆ మొత్తాన్ని ఖర్చుపెడితే ప్రజల ఆశీర్వాదాలు పొందవచ్చని అన్నారు. పేదలకు దానధర్మాలు చేయడం ద్వారా ఆత్మసంతృప్తి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు తమకు ఉన్నదాంట్లోనే చేతనైనంత నిరుపేదలకు సాయం చేయాలని, తమ సంస్థ లక్ష్యం కూడా అదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ వల్లందాస్ సుధాకర్, ఆగె సతీష్ పాల్గొన్నారు.

## రేణికుంట పిఎసిఎస్ ఆధ్వర్యంలో ప్రజా విజయోత్సవాలు

*రాజాపేట, నవంబర్ 30 ప్రభాతవార్త*



రాజపేట మండలం రేణికుంట పిఎసిఎస్ ఆధ్వర్యంలో శనివారం ప్రజా విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీర్ల ఐలయ్య

*మోటకొండూర్ ప్రభాతవార్త నవంబర్ 30*



మోటకొండూర్ మండల కేంద్రంలోని రైతు సమన్వయ సమితి అధ్యక్షులు భూమండ్ల ఐలయ్య , భూమండ్ల శ్రీశైలం మాతృమూర్తి భూమండ్ల ఎట్టమ్మ అనారోగ్యంతో మృతి చెందగా శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆమె మృతహదేనికి పూలమాల వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన..జిల్లా కలెక్టర్

*ఆలేరు నవంబర్ 30 ప్రభాతవార్త*

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఎస్సీ వాల్ఫేర్ హాస్టల్లో హాస్టల్ ను శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్. హనుమంతరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు సరిగా నిర్వహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎస్సీ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ ఆనంద్ కి షోకాజ్ నోటీసు జారీ చేశారు విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందిస్తలేరని మండిపడ్డారు. పేరుకు మాత్రమే పప్పుచారు, నాణ్యత చూస్తే నీళ్ల చారు అని విద్యార్థుల హాజరు గత నాలుగు రోజులుగా తీసుకోకపోవడమే కాకుండా 39 మంది విద్యార్థులు ఉండవలసిన చోట కేవలం 17 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు 22 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు వంట గదిలో సరియైనటువంటి లైటింగ్ లేకపోవడం తో చీకటిలో వంట చేస్తున్న వంటమనుషులు ఈరోజు వండిన కూర కూడా 17 మంది విద్యార్థులకు సరిపోకుండా పోయింది విద్యార్థులు ఉండే గదులలో సరిపైనటువంటి లైటింగ్ కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు కందిపప్పు మరియు చింతపండు లో నాణ్యత పాటించటం లేదు నిర్దేశించిన బ్రాండ్ వాడటం లేదు బాత్రూమ్ కి వెళ్లే దారిలో లైటింగ్ కూడా సరిగా లేదు విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన హాస్టల్ వార్డెన్ ఆనంద్ కి ఎందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవద్దని అడుగుతూ షోకాజ్ నోటీస్ జారీ చేశామన్నారు



## జాలలో "మేమున్నాం" ఫౌండేషన్ ఆర్థిక సాయం

*రాజపేట, నవంబర్ 30 ప్రభాతవార్త*

రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన గజం పున్నెమ్మ గుండె సంబధిత వ్యాధితో భాధపడుతూ శుక్రవారం రాత్రి మరణించగా కుటుంబానికి శనివారం మేమున్నాం ఫౌండేషన్ తరుపున 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి పరామర్శించారు. ఈ కార్యక్రమం లో మేమున్నాం ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు గూడూరు మండలానికి హుసేన్‌నాయక్ రాక

*గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త*

జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ డిసెంబర్ 1న మహబూబాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు. ఈమేరకు ఆయన పర్యటన వివరాలను ఆయన కార్యాలయ వర్గాలు తెలిపాయి. తొలుత ఆదివారం ఉదయం హుసేన్‌నాయక్ కేసముద్రం మండలానికి చేరుకొని అక్కడి గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాలను సందర్శిస్తారని, అనంతరం అదే పట్టణంలో జరిగే ఓ పూజా కార్యక్రమంలో పాల్గొని గూడూరు మండలానికి చేరుకుంటారని తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం మండలంలోని మట్టెవాడ గ్రామంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలను సందర్శిస్తారని తెలిపారు. ఆ తర్వాత హైదరాబాద్ బయలుదేరి వెళతారన్నారు.

## రైతు వేదికలో ఖీఖీరైతు పండుగకార్యక్రమానికి స్పందన కరువు

*రాజాపేట, నవంబర్ 30 ప్రభాతవార్త*

ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతు పాలన కార్యక్రమానికి రాజపేటలో స్పందన కరువైంది. శనివారం రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి తక్కువ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతులు, అధికారులు పాల్గొన్నట్లు రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ తెలిపారు.



## మాల సింహగర్జనకు తరలిరావాలి

*గూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త*

మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని కేంద్రంలోని సికింద్రాబాద్‌లో డిసెంబర్ 1న నిర్వహించనున్న మాల సింహ గర్జన సదస్సుకు జిల్లా నుండి మాలలు పెద్దెత్తున తరలిరావాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బెజ్జం రమేష్ విజ్ఞప్తి చేసారు. జిల్లాలోని 18 మండలాల నుండి మాలలు సభకు బయలుదేరి రావాలని, సభ విజయవంతానికి కృషి

# రుణమాఫీ కింద జిల్లాలో నాలుగో విడత నిధులు విడుదల

## 11642 మంది రైతుల ఖాతాల్లో 110.93కోట్లు

*భువనగిరి ,నవంబర్ 30 ప్రభాతవార్త :*

సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన రుణమాఫీ నిధులు యాదాద్రి భువనగిరి జిల్లాలో నాలుగో విడత 11642 మంది రైతుల గాను సుమారుగా 110 కోట్ల 93 లక్షల 80వేల 6 07రూపాయలు విడుదలైనట్లు సమాచారం. ఇది ఇలా ఉండగా ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకుకు 3077 మంది రైతులకు సుమారుగా 31 కోట్ల 9లక్షల 48,వేల740 ,యాక్సిస్ బ్యాంకు పరిధిలో పదిమంది రైతులకు 6లక్షల59వేల906 రూపాయలు, కెనరా బ్యాంకు పరిధిలో 1862 మంది రైతుల గాను 18 కోట్ల 20 లక్షల 84వేల556 రూపాయలు ,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలో 478 మంది రైతులకు గాను నాలుగు కోట్ల 9లక్షల 59వేల 375 రూపాయలు ,జిల్లా కోఆపరేటివ్ బ్యాంకు నల్గొండ పరిధిలో 1792 మంది రైతుల గాను 12 కోట్ల 85 లక్షల 84వేల 583 రూపాయలు, హెచ్డిఎఫ్సి బ్యాంకు లిమిటెడ్ పరిధిలో ముగ్గు రైతులకు మూడు లక్షల 73వేల 582 రూపాయలు, ఐసిఐసి ఐబ్యాంకు పరిధిలో ఇద్దరు రైతుల గాను 2లక్షల 14వేల914 రూపాయలు ,ఇండియన్ బ్యాంకు పరిధిలో 240 మంది రైతుల గాను ఒక కోటి 91 లక్షల6వేల 883 రూపాయలు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు పరిధిలో 30 మంది రైతుల గాను 26 లక్షల 25 వేల 384 రూపాయలు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ పరిధిలో ఐదు మంది రైతుల గాను ఆరు లక్షల 64 వేల 414 రూపాయలు,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలో 3,192 మంది రైతులకు 31 కోట్ల 90 లక్షల 37వేల 542 రూపాయలు ,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలో 951మంది రైతుల గాను 10 కోట్ల 41 లక్షల20 వేల,717 రూపాయలు చొప్పున నాలుగో విడత రుణమాఫీ నిధుల కింద రైతుల ఖాతాలో జమ కానున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు పరిధిలో గల అడ్డగూడూరు బ్రాంచ్ పరిధిలో 106 మంది రైతులకు గాను ఒక కోటి నాలుగు లక్షల 33వేల583, ఆలేరు బ్రాంచ్ పరిధిలో 119 రైతుల గాను ఒక కోటి 19లక్షల 199 రూపాయలు,ఆత్మకూరు బ్రాంచ్ పరిధిలో 304 మంది రైతులకు మూడు కోట్ల 15 లక్షల 18వేల510 ,భువనగిరి బ్రాంచ్ పరిధిలో 43 మంది రైతుల గాను 45 లక్షల 97వేల,754, బిబి నగర్ బ్రాంచ్ పరిధిలో 130 మంది రైతుల గాను ఒక కోటి 17 లక్షల 73 వేల 104 రూపాయలు, బొల్లపల్లి బ్రాంచ్ లో 119 మంది రైతులకు ఒక కోటి 18,లక్షల86,వేల744 రూపాయలు, బొమ్మలరామారం బ్రాంచ్ పరిధిలో 107 మంది రైతుల గాను ఒక కోటి ఆరు లక్షల 72వేల 99 రూపాయలు ,చీకటి మామిడి బ్రాంచ్ పరిధిలో 52 మంది రైతుల గాను 54,లక్షల7 వేల707రూపాయలు ,చౌటుప్పల్ బ్రాంచ్ పరిధిలో 108 మంది రైతుల గాను ఒక కోటి 23 లక్షల 52వేల,420 ,గోకారం బ్రాంచి పరిధిలో 109 మంది రైతుల గాను 97 లక్షల 35వేల7 రూపాయలు, గుండాల బ్రాంచ్ పరిధిలో 116 ఒక కోటి 5,లక్షల71వేల403,జగదేవపూర్ ఎక్స్ రోడ్ బ్రాంచ్ పరిధిలో 37 మంది రైతులకు గాను 43 లక్షల 24వేల 45 రూపాయలు ,జూలూరు బ్రాంచ్ పరిధిలో 32 మంది రైతుల గాను 33 లక్షల 8వేల 341 రూపాయలు, కొండమడుగు బ్రాంచ్ పరిధిలో 30 మంది రైతులకు గాను 31లక్షల,77వేల 928 రూపాయలు, కొయ్యలగూడెం బ్రాంచ్ పరిధిలో 124 మంది రైతులకు గాను ఒక కోటి 35 లక్షల 9వేల 556 రూపాయలు, మల్కాపురం బ్రాంచ్ పరిధిలో 59 మంది రైతుల గాను 68 లక్షల 47,వేల731 రూపాయలు ,మర్యాలబ్రాంచ్ పరిధిలో 98 మంది రైతులకు 97 లక్షల 43 వేల 767 ,మోత్కూరు బ్రాంచ్ పరిధిలో 277 మంది రైతులకు గాను రెండు కోట్ల 82 లక్షల 86 వేల 378 రూపాయలు ,మోటకొండూరు బ్రాంచ్ పరిధిలో 185 మంది రైతుల గాను ఒక కోటి 77 లక్షల 52వేల 562 రూపాయలు, నారాయణపురం బ్రాంచ్ పరిధిలో 185 మంది రైతుల గాను ఒక కోటి 83 లక్షల 15 వేల41 రూపాయలు, పోచంపల్లి బ్రాంచ్ పరిధిలో 67 మంది రైతుల గాను 67లక్షల89వేల972 ,రాజాపేట బ్రాంచ్ పరిధిలో 114 మంది రైతుల గాను ఒక కోటి 24 లక్షల 52వేల27 రూపాయలు ,రామన్నపేట బ్రాంచ్ పరిధిలో 81 మంది రైతుల గాను 77 లక్షల 24వేల882 ,సర్వేల్ బ్రాంచ్ పరిధిలో 72 మంది రైతుల గాను 69 లక్షల 18వేల 234 రూపాయలు ,తుర్కపల్లి బ్రాంచ్ పరిధిలో 66 మంది రైతుల గాను 60 లక్షల 79 వేల 729 రూపాయలు ,వలిగొండ బ్రాంచ్ పరిధిలో 132 మంది రైతులకు గాను ఒక కోటి 21 లక్షల83వేల 938 రూపాయలు ,వంగపల్లి బ్రాంచ్ పరిధిలో 17 మంది రైతులకు గాను 18లక్షల 99 వేల 293 రూపాయలు, వెంకిర్యాల బ్రాంచ్ పరిధిలో 51 మంది రైతుల గాను 47 లక్షల ఇరవై మూడు వేల 795 రూపాయలు ,యాదగిరిగుట్ట బ్రాంచ్ పరిధిలో 157మంది రైతులకు గాను ఒక కోటి 60 లక్షల 62లక్షల 992 రూపాయల చొప్పున రుణమాఫీ నిధులు విడుదల తెలుస్తుంది.. అదే నల్లగొండ డిసిసి బి శాఖ పరిధిలోని ఆలేరు బ్రాంచ్ పరిధిలో 161 మంది రైతుల గాను ఒక కోటి 1,లక్ష85వేల 88 రూపాయలు, భువనగిరి బ్రాంచ్ పరిధిలో 182 మంది రైతుల గాను ఒక కోటి 33 లక్షల 49 వేల 771 రూపాయలు ,బీబీనగర్ బ్రాంచ్ పరిధిలో 315 మంది రైతులకు గాను రెండు కోట్ల 30 లక్షల 84వేల39 రూపాయలు ,చౌటుప్పల్ బ్రాంచ్ పరిధిలో 170 మంది రైతుల గాను ఒక కోటి 22 లక్షల 61 వేల 375 రూపాయలు, మోత్కూరు బ్రాంచ్ పరిధిలో 425 మంది రైతులకు గాను రెండు కోట్ల 95 లక్షల 58,వేల905 రూపాయలు, రామన్నపేట బ్రాంచ్ పరిధిలో 127 మంది రైతుల గాను 96లక్షల46వేల 115 రూపాయలు, వలిగొండ బ్రాంచ్ పరిధిలో 129 మంది రైతులకు గాను 88 లక్షల 94వేల,132 రూపాయలు, యాదగిరిగుట్ట బ్రాంచ్ పరిధిలో 283 మంది రైతుల గాను రెండు కోట్ల 16లక్షల5వేల158 రూపాయల చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం నిధులను విడుదల చేసినట్లు తెలుస్తుంది.

# రైతులకు సాగునీరు అందించి ఆదుకుంటాం

## భువనగిరి ఎమ్మెల్యే :కుంభం

*భువనగిరి రూరల్ నవంబర్ 30 ప్రభాతవార్త :*

మండల పరిధిలోని వడపర్తి, తాజ్ పూర్, అనంతారం, హన్మపురం, చెరువులలో నీరు నింపుటకు శనివారం స్థానిక ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవో క్రిష్నా రెడ్డి, నీటిపారుదల అధికారులతో కలిసి వనపర్తి కథ  కాలువలను పరిశీలించారు. ఈ సందర్భంగా బసవపురం



ప్రధాన కాలువ ద్వారా సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,..తుర్కపల్లి మండలం రుస్తాపుర్ చెరువు నుండి వడపర్తి కత్వ ద్వారా ముత్తిరెడ్డిగూడెం, రాయగిరి, ముస్తాలపల్లి, చీమల కొండూరు చెరువులు నింపుతే సాగునీరు ద్వారా అధిక పంటలు పండించే అవకాశం ఉంటుందని రైతు కుటుంబాలు ఆర్థికంగా మెరుగుపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోత్తంచెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకుడు అవేస్ చిస్తీ, పోత్మక్ ప్రమోద్ కుమార్, పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేశం, వివి టధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*భువనగిరి నవంబర్ 30 ప్రభాతవార్త :*

నేటి నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం రోజు ప్రజాపాలన విజయోత్సవాల నిర్వహణపై కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు..డిసిపి రాజేష్ చంద్ర, రెవిన్యూ అదనపు జిల్లా కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్ , జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లతో నేటి నుండి 9వ తేది వరకు ప్రజాపాలన విజయో త్సవాల నిర్వహణపై కలెక్టర్ గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలలో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన తేదీల్లో ప్రణాళికాబద్ధంగా వారి శాఖల ద్వారా కార్యక్రమాలను నిర్వహించి రోజువారీ నివేదికలను డాక్యుమెంటరీ ద్వారా



సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ ,ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు.డిసెంబర్ 1 న తెలంగాణ ప్రజా ప్రభుత్వం సంవత్సరంలో సాధించిన లక్ష్యాలపై విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాధమిక, ఉన్నత, ఇంటర్మీడియట్, డిగ్రీ స్థాయిల్లో వకృత్వా, వ్యాసరచన పోటీల, నిర్వహించాలని అన్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పై ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడిఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ రింగ్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 30 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో లింగగిరి రోడ్డు వైపు జరుగుతున్న రింగ్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్‌ను భారీ నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అనా న్నరు. శనివారం హైద్రాబాద్‌లోని మంత్రి నివాసంలో హుజూర్‌నగర్ నాయకులు రింగ్ రోడ్డు పనులు గు రించి మాట్లాడగా స్పందించిన మం త్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న వారితో స్థానిక నాయకులు మాట్లా డి కోర్టు లో వేసిన కేసును వెనక్కి తీసుకునే విధంగా కృషి చేయాలని అన్నారు. అలాగే హుజూర్‌నగర్ మున్సిపాల్టీలో 28 వార్డుల్లో అవసరమైన అభివృద్ధి పనులకు ప్రణా ళికలు, అంచనాలు రూపొందించి అభివృద్ధి నిధులు పొందాలని తెలిపారు. హుజూర్‌నగర్ మున్సిపాల్టీలో అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసే విధ ంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్‌లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వల్లపుదాసు కృష్ణగౌడ్, పార సాయి, రాజా, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.



# మంజూరైన మరుగుదొడ్లను సకాలంలో పూర్తి చేయాలి

*భువనగిరి ,నవంబర్ 30 ప్రభాతవార్త :*

జిల్లాలో మంజూరైన మరుగుదొడ్లను సకాలంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ అన్నారు. నీరు , పారిశుద్ధ్య కమిటీ సమావేశము స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన కొనసాగింది. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ మన మరుగుదొడ్డి , మన ఆత్మ గౌరవము, మరుగుదొడ్డిని పరిశుభ్రముగా వుంచుద్దాం,ఆరోగ్యంగా జీవిద్దామనే అనే అంశములపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ని గ్రామీణ ప్రాంతాల్లో 31504 మరుగుదొడ్లు నిర్మాణము స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమములో నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగింది అన్నారు. ఇటీవల




కొత్తగా మరో 663 మరుగుదొడ్ల నిర్మాణము కొరకు మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటిని సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు . గ్రామానికి 4 చొప్పున జిల్లాలో 1712 కమ్యూనిటీ సోక్‌పిట్స్ నిర్మాణము చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాప ్రిషత్ సి.ఇ.ఒ శోభారాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , జిల్లా పంచాయితీ అదికారి సునంద , డిఎంహెచ్ ఓ మనోహార్ , డిడబ్లుఓ నర్సింహారావు , విద్య శాఖ అధికారి సత్యనారాయణ , ఇఇ ఇరిగేషన్ నర్సింహ్మా ,అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అదికారి సురేష్ ,ఇతర శాఖలఅదికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తెచ్చేందుకు కృషి చేయాలి

## - మండల విద్యాధికారి సైదానాయక్

*మేళ్లచెరువు నవంబర్ 30 ప్రభాతవార్త*

స్థానిక మండల విద్యాకారా ్యలయ ఆవరణలో శనివారం ఇక ్కడ నుంచి బదిలీ అయిన మండల విద్యాధికారి భూక్య సైదానాయక్‌కు ఘన సన్మానం జరిగింది. ఈ సన్మాన సభలో సైదానాయక్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తెచ్ే్చందుకు ఉపాధ్యాయులంతా ప్రత్యేక శ్రద్ధతో కృషి చేయాలని కోరారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ, సభ్యత, సంస్కారం నేర్పాలని అన్నారు. విద్యార్థులు శ్రద్ధ, పట్టుదలతో చదువుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. విద్యారంగంలో, క్రీడారంగంలో మేళ్లచెరువు మండలం అగ్రస్థానంలో ఉండాలని కోరారు. ఈ సన్మాన సభలో మేళ్లచెరువు మండల విదా ్యధికారి కాకుమాను వెంకటరెడ్డి, పొనగండ్ల నారపురెడ్డి, ఒరుగంటి నాగేశ్వరరావు, పూర్ణిమ, వాసవి, నాగెళ్ల నర్సి ంహారెడ్డి, సయ్యద్ దస్తగిరి, మధు, బాలు, వెంకటేశ్వర్లు, మురళికుమారి, గంపల అనిల్‌కుమార్, బాణోతు రాములు నాయక్, షేక్ ఫాతిమా బేగం, ఆంజనేయులు, సత్యప్రసాద్, వెంకటనర్స య ్య, హనుమంతరావు, నర్సి ంహారావు, కోటేశ్వరరావు, తస్లీమ్, శ్రీధర్, రామకోటేశ్వరరావు, రమేష్, వీరస్వామి, బ్రహ్మాచారి, వీరయ ్య, సుధాకర్, మాన్‌సింగ్, షరీఫ్, బాలయ ్య, పుల్లయ ్య, హరిత, శ్రీనునాయక్, అర్వపల్లి, రామారావుతోపాటు అన్ని గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్కూల్ కమిటీల సభ్యులు, పాఠశాలల సిబ్బంది పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# రెమా బైబిల్ కాలేజ్ నాగపూర్ ఇండియా లో డిప్లమా గ్రాడ్యుయేషన్ కు సన్మానం.

*ప్రభాకర్‌ఫోటో:03 సూర్యాపేట నవంబర్ 30 ప్రభాతవార్త*



:బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ సతీమణి దుర్గం కరుణ శ్రీ హెప్సి బా రెమా బైబిల్ కాలేజ్ నాగపూర్ ఇండియా,క్యాంపస్ నందు ఫౌండర్ /ప్రెసిడెంట్ రెవ. యన్.వై. థోరట్ మరియు డా. సంజయ్ మరియు కాతి థోరట్, రెవ. కెన్నెత్ డబ్ల్యూ హెగేన్ రేమా ప్రెసిడెంట్ యు. యస్. ఏ.ల ద్వారా సిస్టర్ దుర్గం కరుణ శ్రీ (హెప్సి బా ) ప్రభాకర్ బైబిల్ ఆధ్యాత్మిక డిప్లొమా గ్రాడ్యుయేషన్, పరిశుద్ధత్మ యొక్క మార్గదర్శకత్వం డిప్లమా థియ్యోలజి గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ మరియు అభిషేకం పొందినారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ గ్రాడ్యుయేట్ పొందటం ఎంతో సంతోషం గా ఉందని.దేవుని పరిచర్య కొరకు నన్ను పురికొల్పి 6 వ తరగతి చదివిన నన్ను నా భర్త 10 వ తరగతి మరియు ఇంటర్ మీడియట్ చదివించి,ఇప్పుడు నాగార్జున విశ్వావిద్యాలయం గుంటూరు, దూర విద్యా కేంద్రం లో బి. ఏ. చదివిస్తూ, ఏమి రాని నన్ను ఇంగ్లీష్ మిడియంలో బైబిల్ కోర్స్ చదవటానికి ప్రోత్స హ పరిచిన నా భర్త గురించి ఎంత చెప్పిన తక్కువే అనీ అన్నారు.ఆలాగే నా కొరకు ప్రార్ధన చేసిన సంఘ బిడ్డలందరికి ప్రభు పేరట వందనాలు తెలుపుతూ,నేను బేతెస్థ మినిస్ట్రీస్ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# ఘనంగా అయ్యప్పపడిపూజ

*మోతె..నవంబరు30, ప్రభాతవార్త..*

అయ్యప్ప స్వాములు ఆటపాటలతో శనివారం మండల కేంద్రంలో బొక్క వీరారెడ్డి స్వామి ఇంటిలో 18వ పడి నారికేల మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. 18 మెట్లతో మండపాన్ని పూలతో సుందరంగా అలంకరించారు. తాంత్రి సతీష్ శర్మ పూజలు నిర్వహించగా, అయ్యప్ప నరసింహారావు పాటలకు అయ్యప్ప స్వాములు, భక్తులు అయ్యప్ప నామ స్వరంతో పులకించిపోయారు. స్వాములకు, భక్తులకు అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు సంబంధించిన అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.



# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం

*..మోతె..నవంబర్ 30 ప్రభాతవార్త.*

.పదవతరగతి వరకు తమతో కలిసి చదువుకుని అనారోగ్యంతో మృతిచెందిన స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. మండలం లోని మామిళ్ళగూడెం గ్రామానికి చెందిన కారింగుల సైదులు అనారోగ్యంతో మృతిచెందాడన్న విషయం తెలుసుకుని పదవ తరగతి మిత్రబృందం వారి వంతు సహాయంగా రూ.30 వేలు అందజేశారు. మిత్రులు సుంకర రవి, షేక్ నాగుల మీరా, జనార్ధన్ , కేసాని వెంకన్న, ఉప్పలయ్య, ఆర్థిక సహాయాన్ని అందించారు

# సేవాదళ్ మండల ప్రధాన కార్యదర్శిగా వినోద్ నాయక్ నియామకం..

*నూతనకల్.. నవంబర్ 30 ప్రభాతవార్త.*



.సేవాదళ్ మండల ప్రధాన కార్యదర్శిగా మండల పరిధిలోని సోమ్లాతండా గ్రామానికి చెందిన గుగులోత్ వినోద్ నాయక్ ను నియమించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు.శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వినోద్ నాయక్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన శాసనసభ్యులు మందుల సామేల్ కు,మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డికి,సేవాదళ్ మండల అధ్యక్షులు నెల్లుట్ల మహేష్ కి, సోమ్లతండ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు నాయక్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం కృష్ణారెడ్డి,మూడ్ మోహన్ నాయక్,మట్టిపల్లి లింగేష్ యాదవ్,రమేష్ నాయక్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కారింగుల సైదులు మృతి కుటుంబానికి తీరని లోటు

*మోతె... నవంబర్ 30 ప్రభాతవార్త..*

మండల పరిధిలోని మామిళ్ళ గూడెం గ్రామానికి చెందిన కారింగుల సైదులు మృతి కుటుంబానికి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సైదులు పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# పత్తి కొనుగోలు కేంద్రాల మార్పు

## - వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీధర్

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 30 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి పరిధిలోని హుజూర్‌నగర్, గరిడేపల్లి, మఠంపల్లి, మేళ్లచెరువుతోపాటు చింతలపాలెం మండలాలకు చెందిన పత్తి రైతులు తమ పత్తి పంటను చింతలపాలెం మండలకేంద్రంలో గల డాక్టర్‌గారు అండ్ ఫ్రెండ్ ్స కాటన్ మిల్లులో కొనుగోలు తాత్కాలికంగా డిసెంబర్ 2 నుండి కొనుగోలు నిలి పివేసిన విషయం గమనించాలని వ్యవసాయ మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీధర్ శనివారం తెలిపారు. కావున రైతులు తమ పత్తిని అదే మండల కేంద్రంలో ని భారతమ్మ కాటన్ మిల్లు, సిసిఐ కొనుగోలు కేంద్రం, లేదా గ్రామాల్లో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని ఆయన తెలిపారు.

# దొంతగాని మట్టయ్య సేవలు మరువలేనివి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 30 ప్రభాతవార్త*



దొంతగాని మట ్టయ్య టిడిపి పార్టీకి చెందిన సేవలు మరువలేనివని పలువురు టిడిపి నాయకులు అన్నారు. శనివారం పట్టణానికి చెందిన సీనియర్ టిడిపి నాయకు లు దొంతగాని మట్టయ్యగౌడ్ అకస్మికంగా మరణించడంతో ఆయన భౌతిక కాయంపై పూలమాలలువేసి నివాళ ులరి ్పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టయ్య గౌడ్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎలక వెంకటేశ్వర్లుగౌడ్, జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామజోగిగౌడ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అలీ, నాయకులు ఆవులపాటి శ్రీనివాస్, అయిల వెంకన్నగౌడ్, దొంతగాని సోములుగౌడ్, దొంతగాని వెంకటేశ్వర్లుగౌడ్, బొమ్మగాని వెంకటేశ్వర్లుగౌడ్, కొమ్రరాజు అంజి, చిరుమామిళ్ల శ్రీధర్, దొంతగాని సైదులుగౌడ్, నగేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాస్ పాఠశాలలో మాస్ పోలింగ్

*మేళ్లచెరువు నవంబర్ 30 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన అభ్యాస్ పాఠశాలలో శనివారం పాఠశాల విద్యార్థులచే ఎన్నికల్లో ఓట్లు వేయడం, లెక్కించడం, ప్రమాణ స్వీకారాలు చేయడంతోపాటు పలు మాస్ పోలింగ్ కార్యక్రమాలు ఉత్సా హభరితంగా నిర్వహించారు. తరగతి గదులను పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటు చేసి విద్యార్థులు ఓట్లు వేస్తూ కొంతమంది విద్యా ర్థులు ఎన్నికల అధికారులుగా, లెక్కింపు అధికారులుగా బాధ్యతలు నిర్వహిస్తూ ఎన్నికల సందడి చేశారు. ఈ కార్య క్రమాల్లో పాఠశాల చైర్మన్ ముడెం శ్రీనివాసరెడ్డి తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఔట్సోర్సింగ్ కమిటీ ఎన్నిక

*తిరుమలగిరి నవంబర్ 30 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మున్సి పాలిటీ కార్యాలయంలో పనిచేస్తున్న ఔట్ సార్సి ంగ్ ఉద్యోగల జె.ఏ.సి నూతన కమిటిని శనివారం ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగ నిర్మాల: ఎల్లమ్మ. గౌరవ సమాధాలుగా ఢిల్లీ యాదగిరి మధ్యలో మహేష్. అధ్యక్షులుగా కందుకూరి సుధాకర్ఉపాడక్షులు మద్దగిరి ఉమే శిరుల గంగరాజు ప్రధాన కాం ్యదర్శిగా కొమ్ముఖి సోమ నరసయ్య సంయుక్త కార్యదర్శిగా గిలకత్తుల సంపత్ కోశాధికారిగా భాగ్యలక్ష్మి కార్యవర్గ సభ్యులు చాగంటి బాబు కందుకూరి సురేష్ పత్తి పురం సుగుణ కందుకూరి అరుణ అన ంతరం నూతన ంగా ఎన్నికైన అధ్యక్షులు కందుకూరి సుధాకర్ మాట్లాడుతు మున్సి పల్ కార్మికుల సంస్యలపై నిరంతరం పారటం చేస్తానని తలపై నమ్మకంతో తనను అధ్యక్షునిగా నియమించినందుకు కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు.

